ప్రజాశక్తి

బుధవారం 21 ఆగస్టు 2024 8 పేజీలు

గుంటూరు

పల్నాడు

కార్పొరేటర్ల ప్రశ్నలకు అధికారుల నీళ్లు

సమావేశంలో అధికారులు, సభ్యులు.. మేయర్ పోడియం ముందు బైటాయించిన కార్పొరేటర్లు

- అవినీతిపై అధికారులను నిలదీసిన సభ్యులు
- సమాధానం చెప్పలేక నీళ్లు నమిలిన అధికారులు
- జిఎంసి సమావేశంలో బయటపడిన లుకలుకలు
- పారిశుధ్యం మొదలు భూముల ఆక్రమణ వరకూ వైఫల్యాలు బహిర్గతం

ప్రజాశక్తి - తెనాలి (గుంటూరు)

గుంటూరు నగరంలో పారిశుధ్యం సరిలేదు. అపరిశుభ్రతకు చిరునామాగా నగరపాలక సంస్థ ఉంది. పబ్లిక్ టాయిలెట్స్ వ్యవస్థ అస్తవ్యస్తం. దీనిలో కాంట్రాక్టర్లు అధికారులు చేతివాటం ప్రదర్శిస్తున్నారు. కార్పోరేషన్ ఆదాయానికి భారీగా గండికొడుతున్నారు. ఇక కార్పోరేషన్ స్థలాలకు రక్షణే లేదు. ఎడాపెడా ఆక్రమించేస్తున్నా అధికారులు చోధ్యం చూస్తున్నారు. ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు పేరిట హోర్డింగులు, జిఎంసి స్థలాలు అప్పనంగా ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టి కార్పోరేషన్ ఆదాయానికి గండి పడుతున్నా అధికారులు చేష్టలుడిగి చూస్తున్నారంటూ నగరపాలక సంస్థ సాధారణ సమావేశంలో కార్పొరేటర్లు ధ్వజమెత్తారు. గత శనివారం వాయిదా పడ్డ గుంటూరు నగరపాలక సంస్థ సాధారణ సమావేశం మేయర్ కావటి శివనాగమనోహర్ అధ్యక్షతన మంగళవారం కొనసాగించారు. అజెండాల్లో కార్పోరేటర్లు సంధించిన 77 ప్రశ్నలతో సమావేశం ప్రారంభమైంది.

పలువురు కార్పొరేటర్లు నగర అభివృద్ధి ప్రణాళికపై అధికారులను నిలదీశారు. అదే సమయంలో కార్పోరేషన్ నిధులు దుర్వినియోగమౌతున్న తీరును ఎండగట్టారు. కో-ఆప్షన్ సభ్యులు పి.నాగేశ్వరరావు ఎస్సీ, ఎస్టీ, బిసిలకు చెందిన బిఫారంలకు పన్నులు వేస్తున్నారని, అవికూడా కొనుగోళ్లు అమ్మకాలు జరిగాయని, వాటిని కొనుగోలుదారు పేరిట మార్చాలని కోరారు. అయితే ప్రభుత్వ నివేశన స్థలాల పేరు మార్పునకు కుదరదని అధికారులు బదులిచ్చారు. 35వ వార్డు కార్పొరేటర్ ఇ.వరప్రసాద్ చెత్త తరలింపుకు ఎన్ని వాహనాలు ఉన్నాయి, వాటి పనితీరు ఏమటని ప్రశ్నించగా 164 వాహనాలున్నాయని, వాటిలో 70 పనిచేస్తుండగా 18 మరమ్మతులకు గురయ్యాయని, 76 పూర్తిగా దెబ్బతిన్న పరిస్థితిలో ఉన్నట్లు అధికారులు వివరించారు. దీనిపై కార్పొరేటర్లు ధ్వజమెత్తారు. పారిశు ధ్యానికి సంబందించి పూర్తి సమాచారం కూడా అధికారుల వద్ద లేదన్నారు. వాహనాల సంఖ్యకూడా సరిగా చెప్పలేకపోయారన్నారు. ప్రత్యేకించి ఓ వాహనం పోలీస్ స్టేషన్‌లో ఉందని, యాక్సిడెంట్‌కు గురైన వాహనం ఇన్సూరెన్స్ కట్టని కారణంగా పోలీస్ స్టేషన్‌కే పరిమితమైందని వరప్రసాద్ అన్నారు. డిప్యూటి మేయర్ వి.వజ్రబాబు జోక్యం చేసుకుని జనాభా సామర్ధ్యానికి తగిన రీతిలో శానిటేషన్ లేదని, టోటల్‌గా పరాశుధ్యం అధ్వాన్నంగా ఉందన్నారు. నగర ▶ 2లో

కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న లక్ష్మణరావు, పాశం రామారావు, ఇతర నాయకులు

గుంటూరు ఛానల్ విస్తరణకు నిధులు కేటాయించాలి

గుంటూరు జిల్లా కలెక్టర్‌కు ఎమ్మెల్సీ, సిపిఎం నాయకుల వినతి

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు ఛానల్‌ను పర్చూరు వరకు పొడిగించేందుకు నిధులు కేటాయించి వెంటనే పనులు ప్రారంభించాలని ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు కోరారు. లక్ష్మణరావు, సిపిఎం నాయకులు మంగళవారం గుంటూరు జిల్లా కలెక్టర్ నాగలక్ష్మిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా లక్ష్మణరావు మాట్లాడుతూ గుంటూరు ఛానల్‌ను పర్చూరు వరకూ పొడిగించాలని దీర్ఘకాలంగా దశల వారీగా ఆందోళనలు జరిగాయని, గతంలో వైపిపి, ప్రస్తుత టిడిపి ప్రజాప్రతినిధులు గుంటూరు ఛానల్‌ను పొడిగించేందుకు నిధులు కేటాయిస్తామని వాగానం చేసినా ఆచరణలో అమలు కావట్లేదని అన్నారు. సిఎం చంద్రబాబుతోపాటు కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, ప్రత్తిపాడు ఎమ్మెల్యే బి.రామాంజనేయులు ఎన్నికలకు ముందు హామీలిచ్చారని గుర్తు చేశారు. గుంటూరు ఛానల్ పొడిగిస్తే ప్రత్తిపాడు, పెదనందిపాడు, కాకుమాను, బాపట్ల, పర్చూరు మండలాలకు చెందిన 50 గ్రామాలకు, 80 వేల ఎకరాలకు సాగునీరు, తాగునీరు కొరత తీరుతుందన్నారు. దీని ప్రాధాన్యతను గుర్తించి భూసేకరణకు అవసరమైన రూ.110 కోట్లను సత్వరమే విడుదల చేయాలని ▶ 2లో

నా భర్త ఆచూకీ చెప్పండి

నెల రోజులుగా కనిపించడం లేదు - చంపేశారా..? దాచేశారా? పల్నాడు ఎస్పీకి మహిళ ఫిర్యాదు

3 లో

గిరిజన బాలికపై లైంగిక దాడి

ఆలస్యంగా వెలుగులోకి

వార్త మెయిన్‌లో

డెంగీతో యువతి మృతి

ప్రజాశక్తి - మేడికొండూరు

మండలంలోని సిరిపురం చైతన్య కాలనీకి ప్రారంభంలో ఉన్న ఎస్సీ కాలనీలో డెంగీ జ్వరంతో యువతి మంగళవారం మృతి చెందారు. కాలనీకి చెందిన మంచు సౌందర్య (28) గత శనివారం రాత్రి జ్వరం బారిన పడ్డారు. ఆదివారము గుంటూరు ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకెళ్లగా మంగళవారం ఉదయం మృతి చెందారు. మృతురాలికి కుమారుడు, కుమార్తె ఉన్నారు. కుమార్తెకు సైతం రెండ్రోజుల నుండి జ్వరం వచ్చినట్లు స్థానికులు చెబుతున్నారు. ఎస్సీ కాలనీలో పలువురు జ్వరాల బారిన పడినా వైద్యారోగ్య సిబ్బంది పట్టించుకోవడం లేదని స్థానికులు విమర్శిస్తున్నారు. సత్వరమే వైద్యశిబిరంతోపాటు ప్రత్యేక పారిశుధ్య పనులు చేయించాలని కోరుతున్నారు.

ఇండస్ట్రియల్ పాలసీ కోసం అభిప్రాయాల సేకరణ

ప్రజాశక్తి-గుంటూరు

సిఎం చంద్రబాబు 24-29 ఇండస్ట్రియల్ పాలసీ తయారు చేయటానికి పరిశ్రమల యజమానులు, పరిశ్రమలకు సంబంధించిన వివిధ అసోషియేషన్ల నుండి సలహాలు, సూచనలు తెలుసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి చెప్పారు. మంగళవారం కలెక్టరేట్‌లో స్పెషల్ డిఐఈపీసీ సమావేశం కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో పలువులురు అసోసియేషన్ నాయకులు తమ అభిప్రాయాలు తెలియజేశారు. నవ్యాంధ్ర ప్లాస్టిక్ అసోషియేషన్ సెక్రెటరీ ఎం.కోటేశ్వరరావు మాట్లాడుతూ పవర్ చార్జెస్, ట్రూ చార్జెస్ తగ్గించాలని, వేస్ట్ ప్లాస్టిక్‌కి 18 శాతం వున్న జీఎస్టీని 5 శాతానికి తగ్గించాలని కోరారు. గతంలో యూనిట్ కాస్ట్ రూ.75 లక్షలుంటే ప్రస్తుతం రూ.25 లక్షలకు తగ్గించారని దాన్ని పెంచాలని కోరారు. ఇన్సెంటివ్‌లు ఒకసారి ఇచ్చి, ఒకసారి ఆపేస్తున్నారని, ప్రతి సంవత్సరం ఇచ్చేలా చూడాలన్నారు. ఎస్.ఎస్.సి.సి.ఐ రీజనల్ హెడ్ జి.పరిమళ మాట్లాడుతూ జిల్లాలో వంద ఎకరాలు టెక్స్‌టైల్స్ పార్క్ కోసం కేటాయించారని, టెక్స్‌టైల్ పార్క్ నిర్మాణం కానందున ఖాళీగా వుందని, ఎలాట్‌మెంట్ ఇచ్చిన తరువాత ఇండస్ట్రీస్ ఓపెన్ చేయని భూములను నోటిఫై చేసి ల్యాండ్‌బ్యాంక్ ఏర్పాటు చేయాలని కోరారు. ల్యాండ్ కన్వర్షన్ చార్జెస్ ఇవ్వాలని, పరిశ్రమలకు లైసెన్స్‌లు ఇచ్చేటప్పుడు గతంలో అదే పరిశ్రమలు అక్కడ ఏర్పాటు అయిందో లేదో పరిశీలించి ఇవ్వాలని కోరారు. ది గుంటూరు డిస్ట్రిక్ట్ కోల్డ్‌స్టోరేజ్ ఓనర్స్ అసోషియేషన్ అధ్యక్షులు సూర్య ప్రకాష్‌రావు మాట్లాడుతూ గుంటూరులో 128 కోల్డ్‌స్టోరేజ్‌లు వున్నాయని, ముఖ్యంగా చిల్లీస్ మాత్రమే నిల్వ చేసుకుంటున్నారని, చిల్లీకి రేటు రాగానే అమ్ముకొని వెళు తున్నారని, కోల్డ్ స్టోరేజ్‌లో 50 శాతం కంటే ఎక్కువగా నిల్వ వుంచట్లేదని తెలిపారు. ఎక్కడైతే కోల్డ్‌స్టోరేజ్‌లు అవసరం వుంటాయో ఆ ఏరియాలోనే పర్మిషన్ ▶ 2లో

మంత్రి సమక్షంలో చెప్పినా దక్కని పరిహారం

ప్రజాశక్తి-తెనాలిరూరల్

మండల కేంద్రమైన దుగ్గిరాలలోని శుభం మహేశ్వరి కోల్డ్ స్టోరేజీలో పసుపు దగ్ధమై ఏడు నెలలు కావస్తున్న ఇంతవరకు ప్రభుత్వం ఇస్తామన్న క్వింటాళ్‌కు రూ.7 వేల పరిహారం ఎప్పుడిస్తారని ఆంధ్రప్రదేశ్ పసుపు రైతులు సంఘం రాష్ట్ర కన్వీనర్ జొన్న శివశంకరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత నెల 10వ తేదీన మార్క్‌ఫెడ్ విజయవాడ కార్యాలయంలో వ్యవసాయ శాఖ మంత్రి అచ్చంనాయుడు సమక్షంలో రైతులు అధికారులతో ఒప్పందం జరిగిందని తెలిపారు. ఇప్పటికే రైతులు ఆందోళన చెందుతున్నారని ఇప్పటికైనా ప్రభుత్వం చొరవ చేసి ఇన్సూరెన్స్ అధికారులతో చర్చలు జరిపి వెంటనే ఇన్సూరెన్స్, ప్రభుత్వం ప్రకటిస్తానన్న ఆర్థిక భరోసా సత్వరమే అందించాలని కోరారు. అగ్నిబాధిత పసుపు రైతుల సంఘం కన్వీనర్ వేములపల్లి వెంకటరామయ్య, పసుపు రైతుల సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ములకా శివ సాంబిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే స్పందించి పసుపు రైతులకు న్యాయం చేసేందుకు చొరవ తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో నాదెళ్ల చంద్ర శేఖర్, నాదెళ్ల సురేంద్ర, గద్దె శ్రీహరి, చందు సత్యనారాయణ, శివారెడ్డి, సురేంద్ర, వెంకటేశ్వరరావు, పుల్లయ్య, గోవిందరెడ్డి పాల్గొన్నారు.

సబ్ కలెక్టర్ కార్యాలయంలో మాట్లాడుతున్న నాయకులు

గుంటూరు ఛానల్ విస్తరణకు నిధులు కేటాయించాలి

(మొదటి పేజీ తరువాయి)

కోరారు. సిపిఎం జిల్లా కార్యదర్శి పాశం రామారావు మాట్లాడుతూ పెదనందిపాడు ప్రాంతం వర్షాధారంపై ఆధారపడి వ్యవసాయం సాగవుతుందన్నారు. అతివృష్టి, అనావృష్టి కారణంగా వ్యవసాయం ఒడిదుడుకులకు లోనవుతోందని చెప్పారు. గుంటూరు ఛానల్‌ను పర్చూరు వరకు పొడిగిస్తే ఈ ప్రాంతం అభివృద్ధికి చెందుతుందన్నారు. కావున వెంటనే నిధులు కేటాయించాలని కోరారు. సిపిఎం పెదనందిపాడు మండల కార్యదర్శి డి.రమేష్‌బాబు మాట్లాడుతూ కొన్నేళ్ల ఆందోళన ఫలితంగా భూసేకరణకు ఎన్నికల ముందు గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసినా, నిధులు కేటాయించలేదన్నారు. కావున అధికారులు, ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరారు. కలెక్టర్ స్పందిస్తూ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకవెళతానని చెప్పారు.

ఇదిలా ఉండగా రైతులు, కౌలురైతుల సమస్యలను కలెక్టర్‌కు రైతు సంఘం నాయకులు కె.వెంకటశివరావు వివరించారు. కౌలు రైతులకు బ్యాంకర్లు నిబంధనల సాకుతో పంట రుణాలు ఇవ్వడం లేదన్నారు. రైతులకు రుణాలిచ్చేటప్పుడు పొలం పాస్‌పుస్తకాన్ని తీసుకుంటున్నారని, ఆ రైతులు చనిపోతే ఆ రుణాన్ని తాము చెల్లిస్తామని కుటుంబీకులు అడిగినా పాస్‌పుస్తకం మాత్రం ఇవ్వడం లేదని చెప్పారు. పెదనందిపాడు మండలంలో వరగాని స్టేట్ బ్యాంకు, బ్యాంక్ ఆఫ్ బరోడా, చైతన్య గోదావరి బ్యాంక్, పెదనందిపాడు స్టేట్ బ్యాంక్‌లు రైతులను, కౌలు రైతులను, రైతుమిత్ర గ్రూపులను రుణాలివ్వకుండా నెలల తరబడి బ్యాంకుల చుట్టూ తిప్పుకుంటూ తీవ్ర ఇబ్బందులు పెడుతున్నాయని తెలిపారు. ఈ సమస్యలనూ పరిష్కరించాలని కోరారు. ఈ సమస్యలపై జెసి భార్గవతేజకూ విన్నవించారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో సిపిఎం నాయకులు జె.రామారావు, కె.శివరావు, ఏడుకొండలు, సిహెచ్ యానాదులు ఉన్నారు.

ఇండస్ట్రియల్ పాలసీ కోసం అభిప్రాయాల సేకరణ

(మొదటి పేజీ తరువాయి)

ఇస్తే బాగుంటుందన్నారు. ఈ కోల్డ్ స్టోరేజ్‌లు గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో లేవని, టాక్స్‌లు కడుతున్నామని, పవర్, వాటర్ ఏర్పాటు చేయాలని, పవర్ చార్జెస్ తగ్గించాలని, కొత్త కోల్డ్ స్టోరేజ్‌లు ప్రత్తిపాడు మార్కెట్ యార్డుకు మార్చారని, అక్కడ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సరిగా లేదని రైతులకు అక్కడికి సరుకును తీసుకువెళ్లడం ఖర్చుతో కూడుకుందని తెలియజేశారు. ఎఫ్.ఎ.పి. ఎస్.ఐ.ఎ పూర్ణచంద్రరావు మాట్లాడుతూ ఎంఎస్ ఎంఈలకు ఇచ్చే ఇన్‌సెంటివ్‌లకు సంవత్సరం బడ్జెట్ కేటాయిస్తే బాగుంటుందని, పరిశ్రమలకు తోడ్పాటు అవుతుందన్నారు. ఆటో నగర్ ఇంజినీర్ అసోషియేషన్ అధ్యక్షులు చాంద్‌బాష మాట్లాడుతూ ఆటో నగర్‌లో ప్లాట్స్ ఫుల్ అయిపోయి వున్నాయని, ప్లాట్స్ కేటాయిస్తే బాగుంటుందని, లోన్స్‌కు బ్యాంక్ షూరిటీలు అడుగుతున్నారని, క్రొత్త ప్రోడక్ట్స్‌కు ఎగ్జిబిషన్ లాంటివి ఏర్పాటు చేయాలని కోరారు. శ్రీ శ్రీనివాస కాటన్ అండ్ జిన్నింగ్ అసోషియేషన్ అధ్యక్షులు సూర్యనారాయణ మాట్లాడుతూ మార్కెట్ సెస్ ఒక శాతం వున్న దానిని తీసివేయాలని, తమిళనాడు , కర్ణాటకలలో సెస్ లేదని తెలిపారు. ది ఎక్స్‌పోర్ట్ మర్చెంట్ అసోషియేషన్ అధ్యక్షులు బండారీ మాట్లాడుతూ నిత్యావసర వస్తువులపై జీఎస్టీ సమంజసం కాదన్నారు. 5 శాతం వున్న జీఎస్టీ ని తీసివేస్తే ఫార్మర్‌కు, కన్జ్యూమర్‌కు లాభం చేకూరుతుందని అన్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ఆయా సంస్థల నుండి అభిప్రాయాలు తెలుసుకొని ప్రభుత్వానికి నివేదిస్తామన్నారు. పరిశ్రమలు డెవలప్మెంట్ కావాలంటే సబ్సిడీ వుండాలని, పవర్ ఛార్జీలు తగ్గించాలని కోరారు. సమావేశంలో చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫాక్టరీస్ ఎం.వి.శివ కుమార్, జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ ఆర్.వెంకటరావు, డిప్యూటీ డైరెక్టర్ ఎం.సుధాకర్ డిప్యూటీ డైరెక్టర్ ఏపీ ఖాదీ అండ్ విఐ బోర్డు రమేష్‌బాబు, అసిస్టెంట్ డైరెక్టర్ చేనేత, జౌళి శాఖ వనజ, వివిధ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

హత్యాచార నిందితులను కఠినంగా శిక్షించండి

కోల్‌కతా ఘటనపై నిరసన ప్రదర్శనలు

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్

కోల్ కత్తాలో ట్రైనీ వైద్యురాలిపై అత్యాచారానికి పాల్పడిన నిందితులను కఠినంగా శిక్షించాలని ఎస్ ఎఫ్ ఐ పల్నాడు జిల్లా కో కన్వీనర్ దుగ్గి అమూల్య డిమాండ్ చేశారు. ట్రైనీ వైద్యురాలిపై హత్యాచార ఘటనను ఖండిస్తూ ఎస్ ఎఫ్ ఐ ఆధ్వర్యంలో సత్తెనపల్లి మండలం రెంటపాళ్ళ లో మంగళవారం అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. పాఠశాల విద్యార్థినులు గ్రామంలో ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా అమూల్య మాట్లాడుతూ ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వాలు కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎస్ ఎఫ్ ఐ నాయకులు చంద్రిక వీనిత రశ్మిత భార్గవి సాయిశ్శైలు, అన్నమ్మ ఐద్వా మహిళలు అనూష, సుజాత పాల్గొన్నారు.

ప్రజాశక్తి - క్రోసూరు

మన భారతదేశంలో ఉన్న రాష్ట్రాల్లో ఎక్కడ కూడా ఇలాంటి అగైత్యాలకు పాల్పడకుండా ఉండే విధంగా చట్టపరమైన చర్యలు తీసుకునే బాధ్యతను న్యాయ శాఖకు పోలీస్ శాఖకు ఆదేశివ్వాలని ఉమ్మడి గుంటూరు జిల్లాజనసేన పార్టీ లీగల్ కమిటీ కార్యదర్శి బయ్యవరపు నరసింహారావు కోరారు. ఈ సందర్భంగా ఓ ప్రకటన విడుదల చేశారు.

ప్రజాశక్తి-మంగళగిరి రూరల్

నిర్మల ఫార్మసీ కళాశాల విద్యార్థులు మంగళవారం ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీని కళాశాల కరస్పాండెంట్

సత్తెనపల్లి మండలం రెంటపాళ్ళలో నిరసన వ్యక్తం చేస్తున్న చిత్రం

రెవరెండ్ సిస్టర్ జి నిర్మల జ్యోతి ప్రారంభించారు. కళాశాల నుండి ఆత్మకూరు జం క్షన్ వరకు ర్యాలీ నిర్వహించి అక్కడ మానవహారంగా ఏర్పడి నిరసన తెలిపారు. ఈ ర్యాలీ మంగళగిరి గాలి గోపురం వద్ద నుండి అంబేద్కర్ సెంటర్ మీదుగా పాత బస్టాండ్ వరకు కొనసాగించారు.

ప్రజాశక్తి-మంగళగిరి

జనసేన పార్టీ మంగళగిరి నియోజకవర్గ ఇన్చార్జ్ చిల్లపల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మంగళగిరి పాత బస్టాండ్ సెంటర్ వద్ద నుంచి కొత్త బస్టాండ్ సమీపంలోని అంబేద్కర్ బొమ్మ వద్ద వరకు జనసేన నాయకులు శాంతి యుత క్యాండిల్ ర్యాలీ మంగళగిరిలో నిర్వ హించారు.

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ఏపీ మెడికల్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ ఆర్ఎంపి(ఐ),పిఎంపి 213/84 నరసరావుపేట డివిజన్ ఆధ్వర్యంలో శాంతియుత నిరసన, ర్యాలీ కార్యక్రమం చేపట్టారు. ముందుగా గడియార స్తంభం సెంటర్లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద

నరసరావుపేటలో ఎమ్మెల్యే అరవిందబాబు, ఏపీ మెడికల్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ నిరసన

బాబు పాల్గొని నిరసనకు మద్దతు ప్రకటించారు.

ప్రజాశక్తి - పొన్నూరు

పట్టణంలోని ప్రభుత్వ ,ప్రైవేటు ఆసుపత్రుల వైద్యులు, వైద్య ఆరోగ్య సిబ్బంది నిరసిస్తూ స్థానిక ఇవాం జెలిన్ బూత్ హాస్పిటల్ వద్ద నుంచి ఐలాండ్ సెంటర్, కూర గాయల మార్కెట్, గాంధీ బొమ్మ సెంటర్ మీదుగా తహశీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ సాగింది. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో ఐఎంఏ పొన్నూరు శాఖ అధ్యక్షుడు డాక్టర్ సజ్జ రవీంద్రనాథ్, కార్య దర్శి డాక్టర్ నాదెండ్ల వెంకటరమణ స్థానిక వైద్యులతో కలిసి వినతిపత్రం అందజేశారు. అంతకు ముందు ధర్నా నిర్వహించారు.

కార్పొరేటర్ల ప్రశ్నలకు అధికారుల నీళ్లు

(మొదటి పేజీ తరువాయి)

పాలక సంస్థ అధికారులే కారణమన్నారు. 57 డివిజన్లలో 16 మంది శానిటరి ఇన్‌స్పెక్టర్లకు గాను ఐదారుగురు మాత్రమే ఉన్నారని, పారిశుధ్యం ఎలా సాధ్యమన్నారు. పారిశుధ్య కార్మికుల నుంచి కమీషన్ నొక్కేసి వారి విధుల నిర్వహణపైనా నియంత్రణ లేకుండా శానిటరి మేస్త్రీలు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ట్రాఫిక్ సిగ్నలింగ్ వ్యవస్థ ఎవరి అధీనంలో ఉందన్న ప్రశ్నకు అధికారుల నుంచి సరైన సమాధానం రాలేదు. దీనిపై డిప్యూటి మేయర్ స్పందించి స్వతహాగా ట్రాఫిక్ సిగ్నల్స్ నిర్వహిస్తామని ముందకొచ్చిన ఓ వ్యక్తికి విలువైన మూడు ప్రదేశాలను కేటాయించారన్నారు. మొత్తం 27 లొకేషన్లలో హోర్డింగ్‌లకు అనుమతిచ్చారని, ఒక్కో హోర్డింగ్ ఏర్పాటుకు నెలకు రూ.1.25 లక్షలు వసూలు చేస్తూ కార్పొరేషన్ ఆదాయానికి గండి కొడుతున్నారని విమర్శించారు. ప్రజల ప్రాణాలకు ముప్పుగా హోర్డింగుల ఏర్పాటు ఉందని, ఇప్పటికైనా నగర పాలక సంస్థ ఆదాయాన్ని కాపాడటంతో పాటు, హోర్డింగ్‌ల ఏర్పాటుపై జాగ్రత్త తీసుకోవాలన్నారు.

నగర పాలక సంస్థకు చెందిన సర్వే నెంబర్ 5/68, 6/69 లో మొత్తం 10.34 ఎకరాల భూమిలో ఆక్రమణలు జరుగుతున్నాయని, ఆక్రమించిన భూమిలో మున్సిపల్ అధికారులే అనుమతులు నిరాకరించామని చెప్పటం సిగ్గుచేటన్నారు. సిటీ ప్లానర్, ఇతర అధికారుల సహకారంతోనే ఆక్రమణలు జరుగుతున్నాయని ఆరోపించారు. నగరపాలక సంస్థ భూములకే రక్షణ లేకపోవటం బాధాకరమన్నారు. దీనిపై సిపి సమాదానమిస్తూ తక్షణ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. పట్టణంలో సులభ్ కాంప్లెక్స్‌లు 30 ఏర్పాటుకు టెండర్లు కట్టబెట్టారని, టెండర్ల కేటాయింపులో బీవోటీ నిబంధనలు ఉల్లంఘించినట్లు డిప్యూటీ మేయర్ ఆరోపించారు. సింగిల్ టెండర్ ఆమోదించకూడదన్న నిబంధన ఉల్లంఘించి ఒక్కరికే కట్టబెట్టారని, రెండేళ్ళ వరకూ టెండరు దారుడు ఎలాంటి నిర్వహణ అధికారికంగా ధృవీకరణ లేదని, మరి సులబ్ కాంప్లెక్స్ పేరిట వసూలు చేస్తున్న సొమ్ము రెండున్నరేళ్ళగా ఏమైందో అధికారులు చెప్పాలని డిమాండ్ చేశారు. అదే సమయంలో గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నజీర్ అహ్మద్ జోక్యం చేసుకుని రెండున్నరేళ్ల కాలంగా మేయర్, డిప్యూటీ మేయర్ ఏం చేశారు, ఇప్పుడెందుకు బుజాలు తడుముకుంటున్నారని ప్రశ్నించారు. దీనిపై డిప్యూటీమేయర్ నీ ప్రశ్నకు సమాధానం చెబుతానని ఏక వచనంతో ఎమ్మెల్యేను సంబోధించటంతో సభలో గందరగోళం జరిగింది. ఎట్టకేలకు ఆ మాటను డిప్యూటీ మేరయ్ ఉపసంహరించుకోవటంతో సభ ప్రశాంతమైంది. అయితే దీనిపై పరిశీలించి చర్యలు తీసుకుంటామని కమిషనర్ పులి శ్రీనివాసరావు బదులిచ్చారు. పట్టణంలో ఆక్రమణలు, రోడ్డు మార్జిన్లు ఆక్రమించి చిరు వ్యాపారాలు కొనసాగిస్తూ, ఆక్రమించిన స్థలంపై అద్దెలు కూడా వసూలు చేస్తున్నారని, అడవితక్కెళ్ళపాడు ప్రాంతంలో టిడ్కోఇళ్ళ వద్ద పారిశుధ్యం, తాగునీరు వంటి సమస్యలను సభ్యులు లేవనెత్తారు. ఆయా సమస్యలపై కమిషనర్, ఈఈ, సిపి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీనిచ్చారు. సమావేశంలో ఎమ్మెల్సీ చంద్రగిరి యేసురత్నం, డిప్యూటి మేయర్ షేక్ సజీల, ఇంజనీరింగ్, ప్లానింగ్, రెవిన్యూ, ప్రజారోగ్య విభాగాలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు..అజెండాలో తప్పొప్పులపై విమర్శ

అజెండాలో పొందుపరచిన కార్పొరేటర్ల ప్రశ్నల పర్వం పూర్తికాగానే 165 అభివృద్ధి పనుల ఆమోదానికి కౌన్సిల్ ముందుంచారు. అజెండాలో అందరి సభ్యుల ఆమోదంతో అని పొందు పరచటాన్ని కార్పొరేటర్లు తప్పు బట్టారు. ఆమోదం కోసం సభ్యుల మందుంచినట్లుగా సరిదిద్దాలని డిమాండ్ చేశారు. భారీగా పన్నులు పొందుపరచినపుడు కనీసం చదువుకునే సమయమైనా ఇవ్వాలని డిప్యూటి మేయర్ బాలవజ్రబాబు కోరారు. అజెండాలో మాజీ ఎమ్మెల్యేలను ఎమ్మెల్యేలుగా ప్రస్తావించటంపై కూడా మేయర్‌ను కార్పొరేటర్లు ప్రశ్నించారు. అజెండాలో ప్రతిపాదించిన సెక్షన్ 88(ఎ)పై చర్చించిన తరువాతే పనులు ఆమోదించాలని కోరారు. బాలకుటీర్ లీజు ప్రక్రియ, అభివృద్ధికి నగరపాలక సంస్థ సహకరించే అంశంపై ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు, ఎమ్మెల్యేలు నజీర్ అహ్మద్, గళ్లా మాధవి ప్రతిపాదనలపై కార్పొరేటర్లు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేశారు. ప్రతిపాదనలు వాయిదా వేయాలని కోరారు. దీనిపై ఎమ్మెల్యే నజీర్ అహ్మద్ కూడా త్వరితగతిన కౌన్సిల్ ఏర్పాటు చేసి అందరికీ ఆమోదయోగ్యమైన నిర్ణయం తీసుకోవాలనటంతో, ఆ ప్రతిపాదన వాయిదా వేసినట్లు మేయర్ మనోహర్ నాయుడు ప్రకటించారు.

ప్రతి 40 రోజులకు సమావేశం నిర్వహించాలి

కార్పొరేషన్ సమావేశం కనీసం ప్రతి 40 రోజులకు ఒకసారైనా నిర్వహించాలని, తద్వారా డివిజన్లలో సమస్యలు తెలుసుకునే వీలుంటుందని పలువురు కార్పోరేటర్లు మేయర్‌ను కోరారు. ఈ మేరకు వినతిపత్రం కూడా సమర్పించారు.

శిలాఫలకాల ధ్వంశంపై నిరసన

పట్టణంలో 54వ వార్డులో శిలాఫలకాలు, పార్టీ జండా దిమ్మెలు ధ్వంసంసౌ కార్పొరేటర్ మల్లవరపు రమ్య ప్రశ్నించారు. ఒక పార్టీకి చెందిన వారి శిలాఫలకాలే ధ్వంసం చేస్తారా? అన్నీ తొలగిస్తారా? అధికారికంగా, అనధికారికంగా ఏర్పాటైన శిలాఫలకా వివరాలను వెల్లడించాలని ఆమె కోరారు. దీనిపై శిలాఫలకాల ఏర్పాటుకు అధికారికంగా అనుమతులుండవని సిపి బదులిచ్చారు. అయితే తన వార్డులో శిలాఫలకాల ధ్వంసంపై ఆమె పోడియం ముందు బైటాయించి నిరసన వ్యక్తం చేశారు. అమెకు మద్దతుగా మరికొంత మంది కార్పొరేటర్లు నిరసన వ్యక్తం చేశారు. కమిషనర్ జోక్యం చేసుకుని లిఖిత పూర్వకంగా పిర్యాదు చేస్తే విచారించి చర్యలు తీసుకుంటామని బదులివ్వడంతో ఆమె నిరసన విరమించారు.

అల్పాహారంలో బూజు...మేయర్‌కు ఫిర్యాదు

సమావేశంలో కార్పొరేటర్లకు పంపిణీ చేసిన అల్పాహారంలో జీడిపప్పులో ఫంగస్ ఉండటాన్ని గుర్తించిన కార్పొరేటర్ బాలాజి తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే మేయర్‌కు చూపించి, సప్లై చేసిన ఆర్ అగ్రహారం శర్మ స్వీట్స్‌పై చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా అప్పటికే ఆరగించేసిన కార్పొరేటర్లు కొందరు సందిగ్ధంలో పడ్డారు. చర్యలు తీసుకోవాల్సిందిగా ప్రజారోగ్య విభాగాన్ని మేయర్ ఆదేశించారు.

నా భర్త ఆచూకీ చెప్పండి

- నెల రోజులుగా కనిపించడం లేదు
- చంపేశారా..? దాచేశారా?
- ఎస్‌పికి మహిళ ఫిర్యాదు

బాధితురాలు నదియా, కుటుంబీకులు

ప్రజాశక్తి - వినుకొండ

తన భర్తను ఇంటి ఆస్తి పంచాయితీ అని పిలిపికొని దాడి చేసి చంపేశారని, అప్పటి నుండి తన ఆచూకి లేదని వినుకొండ పట్టణం కోట్నాల్సా బజారుకు చెందిన షేక్ పెద్దమహబూబ్ సుభాని అలియాస్ మౌలాలి (30) భార్య నదియా 'స్పందన'లో పల్నాడు జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశారు. వినుకొండ పోలీసులకు విన్నవించినా పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆమె వివరాల మేరకు.. నదియా కూలి పని చేసుకుంటూ జీవిస్తున్నారు. తన భర్త జూలై 8వ తేదీన ఆస్తి పంచాయితీ విషయమై మాట్లాడేందుకు వెళ్లాడు. ఎన్నిరోజులైన తిరిగిరాలేదు. తన భర్త పెద్దబాబు సుభాని సోదరులు కరిముల్లా, కరీం, చిన్న సుభానిలు ఉన్నారు. తన భర్త అమ్మమ్మను తానే సాకి యోగక్షేమాలు చూసినందుకు గాను ఆమె తదనంతరం పట్టణంలోని కోట్నాలసా బజార్‌లో గల ఆమె ఇంటిని తనకు ఇచ్చింది. అయితే ఆ ఇంటిని తమ్ముళ్లు నలుగురూ పంచుకోవాలని అడగడంతో తన భర్త దానికి ఒప్పుకోలేదు. దీనిపై కక్షపెంచుకున్న తమ్ముళ్లు పంచాయితీ పేరుతో తన తమ్ముళ్ల, తండ్రి ఈసా మరికొందరు పెద్దమనుషులు 8వ తేదీన పిలిపించి ఘర్షణ పడి దాడి చేసి చంపేసినట్లు నదియాకు తెలిసింది. దీంతో తన భర్త కనబడకపోవడంతో ఎనిమిది రోజులపాటు వెతికి జూలై 16వ తేదీన వినుకొండ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఫిర్యాదు అనంతరం తన భర్త సోదరులను పోలీసులు పిలిపించినా ఫలితం లేకపోయింది. న్యాయం కోసం నెల రోజులుగా స్టేషన్ చుట్టూ తిరుగుతున్నా పోలీసులు పట్టించుకోలేదు. న్యాయవాది సలహా మేరకు పల్నాడు జిల్లా ఎస్పీని కలిసి ఫిర్యాదు చేసింది. ఎస్పీ ఆదేశాల మేరకు ఒక సీఐ తమ వద్దకు వచ్చి విచారించారని నదియా తెలిపారు. తన భర్తకు ఏమైందో చెప్పాలని, పంచాయితీలో పాల్గొన్న కొందరు పెద్దలు చెప్పిన విధంగా చంపేసి ఉంటే డెడ్ బాడీని ఇప్పించి తనకు న్యాయం చేయాలని బాధితురాలు నదియా కోరుతుతున్నారు. తనకు ఇద్దరు చిన్నారులని, ఐదు నెలల గర్భవతినని, భర్త లేకపోవడంతో తామంతా అనాథలమై న్యాయం కోసం తిరుగుతున్నామని నదియా, ఆమె కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

లైసెన్సు లేకుండా వాహనం నడిపితే శిక్ష

ప్రజాశక్తి - పొన్నూరు

యువకులు, విద్యార్థులు డ్రైవింగ్ లైసెన్సులు లేకుండా వాహనాలు నడప రాదని, నడిపినవారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని పట్టణ సీఐ భాస్కర్ హెచ్చరించారు. మంగళవారం పట్టణంలో స్థానిక ఐలాండ్ సెంటర్లో వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత అతివేగంగా ద్విచక్ర వాహనాలు నడుపుతూ ప్రమాదాలకు గురవుతున్నారని అన్నారు. మైనర్లు వాహనాలు నడిపితే తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తామని పేర్కొన్నారు. వాహనాలు నడిపే ప్రతిఒక్కరూ లైసెన్సు కలిగి ఉండి, విధిగా హెల్మెట్ ధరించాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదం కేసులో నిందితుడు అరెస్టు

ప్రజాశక్తి- మంగళగిరి రూరల్

మంగళగిరిలో 2018లో జరిగిన రోడ్డు ప్రమాదం కేసులోని నిందితున్ని అరెస్ట్ చేసినట్లు మంగళగిరి రూరల్ ఎస్ఐ సిహెచ్ వెంకట్ తెలిపారు. నిందితుడు బ్రహ్మయ్య కడపకు చెందిన వ్యక్తి. 2018వ సంవత్సరంలో మంగళగిరి రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో రోడ్ యాక్సిడెంట్లో కేసులో ముద్దాయిగా ఉన్నాడు. అప్పటి నుండి ముద్దాయి ఇంతవరకూ కోర్టుకు వాయిదాల నిమిత్తం హాజరు కాకపోవడంతో కోర్టు వారు ముద్దాయిపై నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేశారు. దీంతో కడపకు వెళ్ళి సదరు ముద్దాయిని అరెస్టు చేసి కోర్టుకు హాజరు పరచగా నిందితుడు బ్రహ్మయ్యకు 15 రోజుల రిమాండ్ పంపారని రూరల్ ఎస్ఐ సిహెచ్ వెంకట్ వెల్లడించారు.

రౌడీ షీటర్లపై బైండోవర్

ప్రజాశక్తి-మంగళగిరి రూరల్

రౌడీ షీటర్లు ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలలో పాల్గొనకుండా, సత్ప్రవర్తన కలిగి ఉండాలని రూరల్ ఎస్ఐ సిహెచ్ వెంకట్ సూచించారు. ఎస్‌పిడిఎస్పిల ఆదేశాల మేరకు మంగళవారం మంగళగిరి రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల రౌడీషీటర్లందరికీ రూరల్ ఎస్సై సిహెచ్ వెంకట్ కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రౌడీషీటర్లు సత్ప్రవర్తన కలిగి ఎలాంటి నేరాలు, అవాంఛనీయ సంఘటనలకు పాల్పడకుండా ఉండాలని పేర్కొన్నారు. అనంతరం రౌడీషీటర్ల నుండి ముందస్తు చర్యల్లో భాగంగా ఒక్కొక్కరికి రూ.ఐదు లక్షలు విలువ చొప్పున బాండ్స్ తీసుకుంటూ మంగళగిరి ఎమ్మార్వో వద్ద బైండోవర్ చేసామని మంగళగిరి రూరల్ ఎస్ఐ సిహెచ్.వెంకట్ తెలిపారు.

వాహనదార్లకు అపరాధరుసుం

ప్రజాశక్తి - తెనాలి

వాహనాలలో పరిమితికి మించిన లోడును అనుమతించేది లేదని మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ టి .రాఘవరావు హెచ్చరించారు. మంగళవారం రవాణా శాఖ అధికారులు పట్టణంలో విద్యార్థులను తరలిస్తున్న ఆటోలను పరిశీలించారు. పరిమితికి మించిన సంఖ్యలో ఆటోలో విద్యార్థులు ఉండటం, సరుకు రవాణా ప్రాంతంలో విద్యార్థులు కూర్చొని ఉండటాన్ని గుర్తించిన అధికారులు మూడు ఆటోలకు అపరాధరుసం విధించారు. వారి నుంచి రూ.20వేలు అపరాధ రుసుం వసూలు చేసినట్లు రాఘవరావు తెలిపారు. ఇప్పటికే ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పించామని అయినా నిబంధనలు ఉల్లంఘిస్తున్నారని, అలాంటి వారిని ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. ఆయన వెంట ఏఎంవి ఐ.మధుసూదన రావు, సిబ్బంది ఉన్నారు.

బ్రహ్మోత్సవాల్లో అన్నదానం

ప్రజాశక్తి-వినుకొండ

వినుకొండ శ్రీవెంకటేశ్వర స్వామి వారి 38వ వార్షిక బ్రహ్మోత్సవములు ఐదురోజులుగా నిర్వహించారు. శ్రీఅలివేలు మంగ పద్మావతి సమేత శ్రీవెంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించినట్లు ఆలయ దేవస్థాన పాలకవర్గ సభ్యులు అధ్యక్షులు రెడ్డి బంగారయ్య ప్రధాన కార్యదర్శి అచ్యుత కృష్ణ సుబ్బారావు కోశాధికారి కాళ్ళ రామ కోటేశ్వరరావు వీరి చేతుల మీదగా అత్యంత వైభవంగా మంగళవారం ముగిశాయి తెలిపారు. అనంతరం వారు ఏర్పాటు చేసిన అన్నదానాన్ని ప్రారంభించారు

మురికి నీరు నిల్వ లేకుండా చూడాలి

ప్రజాశక్తి - పెదకూరపాడు

ఇంటిపరిసరాలలో ఊరికినీరు నిల్వ లేకుండా చూడాలని తాళ్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు వెలిగొండరెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని తాళ్లూరులో దోమల నిరోధక దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేశారు. ఖాళీ స్థలాల్లో ఇంటి పరిసరాల్లో దోమలు పెరగడానికి అవకాశం ఇవ్వరాదన్నారు. దోమ లార్వాను ఎప్పటికప్పుడు చంపేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. వైద్య సూపర్‌వైజర్లు, ఏఎన్ఎంలు, నర్సులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఒరిజినల్ సర్టిఫికెట్లు పోయినవి

సత్తెనపల్లి మండలం, అబ్బూరు గ్రామానికి చెందిన మద్దినేని పవన్‌కుమార్ తండ్రి వెంకటశివ కు సంబంధించిన పదోతరగతి, ఇంటర్మీడియట్ ఒరిజినల్ మార్కుల జాబితాలు ఇంటర్మీడియట్ ఒరిజినల్ టీ.సి.లు పోయినవి. 1-07-2024 న అబ్బూరు నుండి ద్విచక్ర వాహనం పై సత్తెనపల్లి వస్తుండగా మార్గమధ్యంలో పోయినవి. దొరికినవారు ఈ క్రింది చిరునామాకు తెలియపరచగలరు. స్వయంగా తెచ్చి ఇచ్చిన వారికి తగిన పారితోషికం ఇవ్వబడును.

ఇట్లు
మద్దినేని పవన్ కుమార్
అబ్బూరు, సత్తెనపల్లి మండలం
సెల్ నెం 8096336306

SUMMONS TO ACCUSED
(Sec. 61 of Cr.P.C)
IN THE COURT OF THE HON'BLE ADDL. JUDICIAL MAGISTRATE OF FIRST CLASS: MARKAPUR
C.C.No. 511/2018

Vaddi Parvathi Devi ...... Complainant
Vs.
Puli Pongu Lazar ... ... Accused
To
Accused :
Puli Pongu Lazar,
S/o. Manikyam, Previously worked as Faculty in Dr.Samuel George Pharmacy College, Tarlupadu Road, Markapur Town. Presently working in Sri Krishnaveni College, Narasaraopeta, Palnadu District.

Whereas the above named Complainant filed a case against the Accused under Sec.138 of N.I. Act at Markapur, Prakasam District, Andhra Pradesh. The Accused attendance is necessary to answer the charge framed U/Sec.138 of N.I. Act and here by required to appear before the Hon'ble Addl. Judicial Magistrate of First Class, Markapur, Prakasam District, Andhra Pradesh court at 10:30 A.M. on 23-08-2024 in person or by pleader duly instructed. Otherwise the Hon'ble Court issue Non-Bailable Warrant against the Accused.

(By the orders of the above Hon'ble Court)

Hearing date : 23-08-2024.
Markapur, **Y.Anil Kumar,**
Advocate for Complainant.

SUMMONS TO ACCUSED
(Sec. 61 of Cr.P.C)
IN THE COURT OF THE HON'BLE ADDL. JUDICIAL MAGISTRATE OF FIRST CLASS: MARKAPUR
C.C.No. 510/2018

Vaddi Parvathi Devi ... Complainant
Vs.
Puli Pongu Lazar ... Accused
To
Accused :
Puli Pongu Lazar,
S/o. Manikyam,
Previously worked as Faculty in Dr.Samuel George Pharmacy College, Tarlupadu Road, Markapur Town. Presently working in Sri Krishnaveni College, Narasaraopeta, Palnadu District.

Whereas the above named Complainant filed a case against the Accused under Sec.138 of N.I. Act at Markapur, Prakasam District, Andhra Pradesh. The Accused attendance is necessary to answer the charge framed U/Sec.138 of N.I. Act and here by required to appear before the Hon'ble Addl. Judicial Magistrate of First Class, Markapur, Prakasam District, Andhra Pradesh court at 10:30 A.M. on 23-08-2024 in person or by pleader duly instructed. Otherwise the Hon'ble Court issue Non-Bailable Warrant against the Accused.

(By the orders of the above Hon'ble Court)

Hearing date : 23-08-2024.
Markapur, **Y.Anil Kumar,**
Advocate for Complainant.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్ కోర్టు, సత్తెనపల్లి
ఐ.ఎ. నెం.617/2020 ఇన్ ఓ.యస్. 309/2015

బిట్వీన్ :
పమిడిమళ్ళ వెంకట జాలమ్మ భర్త (లేటు) పుల్లారావు హిందువు, వయస్సు 74 సం॥ లు, సాకిన్, డోర్. నెం. 3-131, దొండపాడు గ్రామం తుళ్ళూరు మండలం, గుంటూరు జిల్లా.
2. పెనుమాక సుబ్బారావు తండ్రి శంకరరావు హిందువు, వయస్సు 36 సం॥లు, సాకిన్, డోర్. నెం. 3-131, దొండపాడు గ్రాము తుళ్ళూరు మండలం, గుంటూరు జిల్లా.
..... పిటీషనర్లు - ప్రపోజ్ పార్టీలు
మరియు
పొదిలి వెంకట పద్మావతి భర్త బ్రహ్మయ్య, హిందువు, వయస్సు 37 సం॥లు, గృహిణి, సాకిన్ పాతరెడ్డిపాలెం గ్రామం, చేబ్రోలు మండలం, గుంటూరు జిల్లా.
(వాది)
పమిడిమళ్ళ అంకమ్మరావు తండ్రి (లేటు) పుల్లారావు హిందువు, వయస్సు 42 సం౹ఎలు, వ్యవసాయం, సాకిన్ డోర్. నెం. 9-31, 2వలైను, నాయుడుపేట, కొరిటిపాడు, గుంటూరు టౌన్, (1వ ప్రతివాది)
3. యస్.ఆర్. ఇమేజ్ ఎస్టేట్, గుంటూరు రిప్రజెంటెడ్ బై ఇట్స్ ప్రొప్రయిటర్ ఆకుల సాంబశివరావు తండ్రి కోటేశ్వరరావు, హిందువు, వయస్సు 56 సం॥లు, వ్యాపారం, ఆఫీస్ అడ్రస్ డోర్.నెం.6-11-16, 11/2 అరండల్పేట, గుంటూరు టౌన్ (2వ ప్రతివాది)
... రెస్పాండెంట్లు

ఇందుమూలముగా పై నెంబరు పిటీషన్‌లోని 1వ రెస్పాండెంటు (వాది)కి తెలియజేయునది ఏమనగా పై నెంబరు పిటీషన్ ని 1 మరియు 2 పిటీషనర్లు తమను పై నెంబరు దావాలో 4 మరియు 5వ ప్రతివాదులుగా చేర్చుమని కోర్టు వారిని కోరుతూ పై నెంబరు పిటీషన్ దాఖలు చేసియున్నారు. సదరు పిటీషనులో మీకు నోటీసు జారీచేయు నిమిత్తం కోర్టు వారు పై నెంబరు పిటీషనును ది.02.09.2024నకు వాయిదా వేసి యున్నారు. కావున మీలో 1వ రెస్పాండెంటు (వాది) స్వయంగా గాని, లేదా న్యాయవాది ద్వారా గాని ది. 02.09.2024న ఉదయం 10.00గంటలకు పై తెలిపిన కోర్టు వారి ఎదుట హాజరు అయి మీకు గల ఆక్షేపణలను తెలుపుకొనవలసినది. లేనియెడల కోర్టు వారు మీ పరోక్షమందు పై నెంబరు పిటీషనును విచారించి తీర్మానించగలరని తెలియజేయడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా తేది: 02.09.2024
సత్తెనపల్లి
ది.05.08.2024

ఇట్లు
యమ్.వి.యస్. ప్రభాకర్,
అడ్వకేటు
సత్తెనపల్లి బార్ అసోసియేషన్
సత్తెనపల్లి - 522403

మహారాజశ్రీ నరసరావుపేట ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి
E.P 178/2023 OS. 591/2022

Between:-
పెండెల రమాదేవి .... D.HR
V/S
సోము సుధారాణి,
సోము సాహితీ.. ..... J.D.R
To,
సోము సుధారాణి w/o late నాగేశ్వరరావు, సోము సాహితీ D/o late నాగేశ్వరరావు, R/D 3-9-21, పాతూరు, నరసరావుపేట.

పై నెం. EP ని డిక్రీ బాకీ వసూలు నిమిత్తం ఫైలు జప్తు కాబడిన షెడ్యూలు ఆస్థి వేలం జరుపుట ద్వారా వసూలు చేయుటకు దాఖలు చేయగా శ్రీ కోర్టు వారు ఇందలి JDRS 021 R 66 ప్రకారం నోటీసు నిమిత్తం ది.4-09-2024 కు వాయిదా అయి ఉన్నది. కావున ఇందలి JDRS వారు స్వయంగా కానీ లాయరు గారి ద్వారా కానీ సదరు వాయిదా తేదీన ఉదయం 10.30 ని.లకు హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొన వలెను. లేని యెడల మీ పరోక్ష మందు తీర్మానించ బడునని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు మేరకు
వాయిదా ది.4-09-2024

ఇట్లు.
చెన్నుపాటి నాగేశ్వరరావు,
DHR తరపు న్యాయవాది,
నరసరావుపేట, పల్నాడు జిల్లా.
సెల్ నెం : 9441065687

ప్రకటన

ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా నా క్లయింట్ షేక్ షకీలా W/o జిలాని నరసరావుపేట వారి వల్ల సమాచారం పొంది తెలియజేయునది ఏమనగా...

నా క్లయింట్ ది. ప05-03-2020వ తేదీన ముచ్చగాని వెంకటేశ్వర్లు గారి వద్ద నుండి విక్రయము పొంది ది. 05-03-2020వ తేదీన నరసరావుపేట రిజిస్ట్రార్ కార్యాలయంలో 3461/2020 గా రిజిష్టర్ పొంది సర్వ సంపూర్ణ హక్కులతో అనుభవించు చున్నారు. ముచ్చగాని వెంకటేశ్వర్లు గారు ది. 07-07-1971వ తేదీన చుక్కా కోటమ్మ W/o వీరభద్రయ్య, చలువాది నాగయ్య S/o బాలకోటయ్యల నుండి విక్రయము పొంది ది. 07-07-1971వ తేదీన నరసరావుపేట రిజిస్ట్రార్‌కార్యాలయంలో 2030/1971 గా రిజిష్టర్ కాబడి సర్వ సంపూర్ణ హక్కులతో అనుభవించుచూ ఉండెను. సదరు ముచ్చగాని వెంకటేశ్వర్లు S/o బాలయ్య గారు పైన తెలిపిన 2030/1971 తేదీ : 07-07-1971 దస్తావేజులను లామినేషన్ చేయించియున్నారు. సదరు దస్తావేజులపై ఎటువంటి లావాదేవీలు వున్నా మరియు ఆక్షేపణలు వున్న మాకు తెలియజేయగలరు.

ముప్పాళ్ల రవికాంత్,
అడ్వకేట్.

మహారాజశ్రీ పిడుగురాళ్ళ సివిల్‌జడ్జి (జూనియర్ డివిజన్) కోర్టులో
ఓ.యస్. నెం. 196/2023

బిట్వీన్ :
బంక రమణ .... వాది
మరియు
పురంశెట్టి ఆంజనేయులు ... ప్రతివాది
ప్రతివాది :- పురంశెట్టి ఆంజనేయులు, S/o పెద్ద చలమయ్య @ చలమయ్య, హిందు, వయస్సు 42 సం॥లు, వ్యవసాయం, R/o శివాలయం టెంపుల్ ప్రక్క బజారు, పెదగార్లపాడు గ్రామం, దాచేపల్లి మండలం, పల్నాడుజిల్లా, జెసిజెసి గురజాల

ఈ దావాలో ప్రతివాది పురంశెట్టి ఆంజనేయులుకు ఎన్ని పర్యాయములు దావా సమన్లు పంపినప్పటికిన్నీ ప్రతివాది వాటిని దురుద్దేశ్యపూర్వకంగా తీసుకొనక తిరిగి పంపుచున్నందు వలన ప్రతివాదికి నోటీసును ఈ ప్రకటన ద్వారా కోర్టువారి జారీ చేసి మీ హాజరు నిమిత్తం ఈ దావాను తేది : 06-09-2024నకు వాయిదా వేసినారు. కావున మీరు ఆ తేదీన ఉదయం 10-30 గం.లకు పై కోరుట్వఆరి యెదుట స్వయంగా గానీ, వకీలు ద్వారా గానీ హాజరై పై దావాలో మీ ఆక్షేపణలను తెలియజేయగలరు. లేనియెడల పై దావాను మీ పరోక్షమందు తీర్మానించెదరని తెలియ జేయటమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో)

మాదాసు వెంకటేశ్వరరావు,
అడ్వకేట్, పిడుగురాళ్ళ.
సెల్ నెం : 99084 64246

నరసరావుపేటలో కళాశాల విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న రూరల్ సిఐ పి.రామకృష్ణ

మైనర్లకు వాహనాలిస్తే తల్లిదండ్రులపై చర్యలు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటించడం హెల్మెట్ ధరించడం ద్వారా సురక్షిత ప్రయాణం చేయొచ్చని నరస రావుపేట ట్రాఫిక్ సిఐ రమేష్ బాబు అన్నారు. మంగళవారం పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేట పట్టణం మల్లమ్మ సెంటర్ లో ట్రాఫిక్ పోలీసులు ట్రాఫిక్ సమస్యలపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు.ఈ సందర్భంగా రమేష్ బాబు మాట్లాడుతూ ప్రమాదాల నివారణకు చర్యలలో భాగంగా పల్నాడు ఎస్పీ కె.శ్రీనివాసరావు, నరస రావుపేట ఇంచార్జ్ డిఎస్పీ అదనపు ఎస్పీ లక్ష్మీపతి ఆదేశాల మేరకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. మైనర్లకు వాహనాలు ఇస్తే వాని తల్లిదండ్రులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్స్, వాహన ధ్రువీకరణ పత్రాలతో ద్విచక్ర వాహన దారులు విధిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. ద్విచక్ర వాహనాలు నడుపుతున్న మైనర్లను అదుపులోకి తీసుకుని తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ ఇచ్చి వదిలేశామన్నారు. వాహనం నెంబర్ ప్లేట్,వాహన ధ్రువీకరణ పత్రాలు లేని 10 వాహనాలకు జరిమానాలు విధించామన్నారు. నో పార్కింగ్ ఏరియాలో వాహనాలు నిలుపరాదని సూచించారు.

మహిళలకు ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కల్పిస్తున్న పోలీసులు

పరస్పర సహకారంతో ట్రాఫిక్ సమస్య లేకుండా చూడండి

పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేట పట్టణంలో వ్యాపారులు పరస్పర సహకారంతో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా సహకరించాలని 2వ పట్టణ ఎస్ఐ టి అశోక్ కుమార్ సూచించారు. పట్టణంలో ని ఉచ్చయ్య పెంటయ్య బజారులో నిత్యం ట్రాఫిక్ సమస్య నెలకొంటుందని స్థానికుల ఫిర్యాదు మేరకు ఆ ప్రాంతంలో వ్యాపారస్తులకు అవగాహన కల్పించినట్లు ఎస్ఐ చెప్పారు.

ట్రాఫిక్ నిబంధనలు తెలియక ప్రమాదాల బారిన పడొద్దు

మైనర్లు వాహనాలు నడపొద్దని ట్రాఫిక్ నిబంధనలు తెలియక వాహనాలు నడిపి ద్విచక్ర వాహనాలు నడిపి ప్రమాదాల బారిన పడొద్దని రూరల్ సిఐ పి రామకష్ణ అన్నారు. నరసరావుపేట పట్టణం కోటప్పకొండ రోడ్డులో కళాశాల వద్ద వాహనాలు తనిఖీ చేశారు. ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యల గురించి వివరించారు.

మైనర్లు పట్టిబడితే వాహనాలు సీజ్

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

పిడుగురాళ్లలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు.ఈ సందర్భంగా పట్టణంలో ద్విచక్ర వాహనాలు నడుపుతూ పట్టుబడ్డ మైనర్లకు స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద కౌన్సెలింగ్ నిర్వహించారు.ఈ సందర్భంగా పిడుగురాళ్ళ సిఐ వెంకట్రావ్ మాట్లడుతూ మైనర్లకు వాహానాలు ఇచ్చిన వారిపై కూడా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మైనర్లు ద్విచక్ర వాహనాలు నడుపుతూ కనుక పట్టుబడితే వాటిని సీజ్ చేస్తామని హెచ్చరించారు.

అన్ని శాఖలూ సమన్వయంతో పని చేయాలి : కలెక్టర్

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

అన్ని శాఖలు సమన్వయంతో పని చేసినప్పుడే ప్రజలకు నాణ్యమైన సేవలు అందించగలమని జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు అన్నారు. మంగళవారం మధ్యాహ్నం స్థానిక కలెక్టరేట్ లోని గుర్రం జాషువా సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు జిల్లా అధికారుల సమన్వయ సమావేశం నిర్వహించారు. పౌర సేవలు ఏ ఒక్క శాఖకు పరిమితం కాదని, ఇతర శాఖల సహకారంతో ముడిపడి ఉంటాయన్నారు. శాఖల వారీగా సమీక్షించి ప్రాధాన్యత కార్యక్రమాలను వెంటనే పూర్తి చేయాలన్నారు. మహిళాభివద్ధి %డ% శిశు సంక్షేమ శాఖకు సంబంధించి అంగన్వాడీలకు పౌర సరఫరాల శాఖ ద్వారా కందిపప్పు సరఫరాలో ఇబ్బందులున్నందున స్థానికంగా సర్దుబాటు చేసుకుని పిల్లలకు పౌష్టికాహారం అందించాలని సూచించారు. నూతనంగా మంజూరైన అంగన్ వాడీ భవనాలను వేగవంతంగా పూర్తి చేయాలని గహ నిర్మాణ శాఖ, పంచాయతీ రాజ్ శాఖలను ఆదేశించారు. నరసరావుపేట పట్టణంలో వన్ స్టాప్ సెంటర్ ఏర్పాటు కోసం రెవెన్యూ శాఖ ద్వారా స్థలం వెంటనే కేటాయిస్తామన్నారు. గహ నిర్మాణాల ద్వారా నకిరేకల్ మండలంలో 3,69,000 అదనపు ఉపాధి హామీ పని దినాలు కల్పించే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డ్వామా అధికారులను ఆదేశించారు. 'తల్లి పేరుతో ఒక మొక్క ' కార్యక్రమం ద్వారా పచ్చదనం పెంపొందించే కార్యక్రమానికి అటవీ శాఖ సహాయంతో మొక్కల సేకరణ పూర్తి చేయాలన్నారు. ఫీల్డ్ అసిస్టెంట్ల ఖాళీలను నిబంధనల ప్రకారం, రోస్టర్ ప్రకారం భర్తీ చేయాలని ఎంపీడీఓలను ఆదేశించారు. ఆగస్టు 23 న అన్ని గ్రామ పంచాయితీలలో నిర్వహించనున్న గ్రామ సభలను విజయవంతం చేయాలన్నారు. గ్రామ సభల్లో మండల స్పెషల్ ఆఫీసర్లు సైతం పాల్గొనాలన్నారు. జిల్లాలోని ఎత్తిపోతల పథకాల లోని చిన్న చిన్న సమస్యలు పరిష్కరించి చివరి ఆయకట్టు రైతులకు నీరు అందేలా చూడాలని నీటి పారుదల శాఖ అధికారులను ఆదేశించారు. సాగర్ లో పుష్కలంగా నీరుండటం, జిల్లాలో సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం నమోదైన కారణంగా సాగుకు సిద్ధమైన రైతులకు విత్తనాలు, డీఏపీ, ఇతర ఎరువుల కొరత రాకుండా చూడాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. మున్సిపల్ కమిషనర్లు తమ పరిధిలోని పాఠశాలలు, హాస్టళ్లు, అంగన్ వాడీ కేంద్రాలు, ఆసుపత్రులను ఎప్పటికప్పుడు తనిఖీ చేసి చెత్త నిర్వహణను పర్యవేక్షించాలన్నారు. మున్సిపాలిటీలలో

పారిశుద్ధ్యం, తాగునీరు, వీధి దీపాలు వంటి కనీస వసతుల విషయంలో రాజీకి తావుండకూడదన్నారు.

10 లోగా మండల ప్రణాళికలు సిద్ధం చేయండి..

వికసిత ఆంధ్ర ప్రదేశ్ విజన్ 2047 ప్రణాళిక కోసం మండల స్థాయిలో ప్రణాళికలను సెప్టెంబరు 10 నాటికి సిద్ధం చేయాలని ఆదేశించారు. మండలాల వారీగా తహశీల్దార్లు, ఎంపిడివోలు, ఏఎస్వోలు /ఈవోఆర్డీ లు కలిసి 100 రోజుల ప్రణాళికలు రూపొందించాలన్నారు. ప్రతి మండలం ఏడాదికి 15 శాతం వద్ధి చెందేందుకు ఉన్న అవకాశాలు, బలాలు, బలహీనతలు, వనరులు, ప్రతిబంధకాలు వంటి అంశాలను పేర్కొంటూ నివేదిక రూపొందించాలన్నారు. మండలాల అభివద్ధికి కేంద్ర/రాష్ట్ర ప్రభుత్వాల నుంచి అవసరమైన సహకారం, ప్రోత్సాహకాల గురించి నివేదికలో పొందుపరచాలన్నారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్, డీఆర్వో వినాయకం మరియు జిల్లా స్థాయి, మండల స్థాయి అధికారులు, మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

లింగంగుంట్ల అగ్రహారం భూముల వ్యవహారంపై జేసీ సమీక్ష

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

పుష్పగిరి మఠం లింగంగుంట్ల అగ్రహారం భూముల వ్యవహారంపై కమిటీ సభ్యులతో పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ మంగళవారం సమావేశమయ్యారు. పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేట కలెక్టరేట్‌లో నిర్వహించిన సమీక్షలో భూములకు సంబంధించి సాగు వివరాలు, నివాస గృహాల వివరాలు కమిటీ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ఎండోమెంట్ - రైతుల సమ న్వయంతో సర్వే శాఖ ద్వారా భూ వర్గీకరణను సరి చూశారు. సర్వేకు సంబంధించిన పనులను బుధవారం నుండి ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు.

మ్యాప్‌ను పరిశీలిస్తున్న జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్

సమావేశంలో నరసరావుపేట తహశీల్దార్ కె.వేణు గోపాలరావు, సర్వే అధికారులు పాల్గొన్నారు.

పాఠశాల అభివృద్ధికి రూ.1,25,000

ప్రజాశక్తి-పెదకూరపాడు

పెదకూరపాడులోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల అభివృద్ధి నిమిత్తం పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ లక్ష రూపాయలు, మాజీ ఎంపీపీ గల్లా బాబురావు రూ.25 వేలను మండల పార్టీ అధ్యక్షులు అర్తిమల్ల రమేష్ చేతుల మీదుగా స్కూలు హెడ్మాస్టర్ కాకాని వెంకటరమణకు అందించారు. కార్యక్రమంలో దుప్పటి బాలకృష్ణ, ఎస్ కె బాషా, మద్దినేని సత్యం, జాగర్లమూడి రఘుపతిరావు పాల్గొన్నారు.

నగదును ప్రధానోపాధ్యాయుడుకి అందజేస్తున్న టిడిపి మండల అధ్యక్షుడు ఆర్తిమళ్ల రమేష్, తదితరులు

అటవీ భూముల పట్టాల పంపిణీ

ప్రజాశక్తి-నకరికల్లు

పేద ప్రజల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని సత్తెనపల్లి ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. నకరికల్లు లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంగళవారం అటవీ భూమి పట్టాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. 86.40 అటవీ భూములను సాగు చేసిన ఎస్టి కాలనీ వాసులకు 55 మందికి పట్టాలను అందజేశారు. ముఖ్యఅతిథిగా హాజరైన లక్ష్మీనారాయణ మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో దళితులకు గిరి జనులకు కేటాయించిన ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్

అటవీ భూముల పట్టాల పంపిణీ లో ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ

నిధులను ప్రక్కదారి పట్టించారని దుయ్యపట్టారు. అనంతరం గ్రామంలోని లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో అదనపు గదులకు భూమి పూజ నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా వెల్ఫేర్ అధికారి ఎల్ వరలక్ష్మి, టిడిపి నాయకులు నాగోతు. సౌరయ్య, డాక్టర్ సింగరాజు సాయికృష్ణ, సాగి శ్రీను, కన్నా ఫణీంద్ర, లాయర్ అలీ బాషా, బత్తుల అప్పా రావు, రావెళ్ళ గోపి, డాక్టర్ అహ్మద్ బుడే, కరాలపాటి వలి తదితరులు పాల్గొన్నారు.

వసతిగృహాల్లో సౌకర్యాలు లేకపోతే కఠిన చర్యలు

పురుషోత్తపట్నంలో గిరిజన పాఠశాల, వసతిగృహంలో తనిఖీలు చేసిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు

ప్రజాశక్తి-చిలకలూరిపేట

వసతిగృహాల్లో సమస్యలు, సౌకర్యాల లేమి ఉన్న సంబంధిత బాధ్యులపై కఠిన చర్యలు ఉంటాయని ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. స్థానిక పురుషోత్త పట్నంలోని గిరిజన హాస్టల్‌ను మంగళవారం ఆయన తనిఖీ చేశారు. అనకాపల్లి హాస్టల్ ఘటన నేపథ్యం లో రాష్ట్రంలోని మొత్తం ప్రభుత్వ, ప్రైవేటు ఆధ్వర్యంలోని హాస్టళ్లు, వసతి గృహాలు, అనాథాశ్రమాలపై నిశిత దృష్టి సారించారని ముఖ్యమంత్రి ఆదేశించినట్లు ఆయన చెప్పారు. పురుషోత్త పట్నంలో గిరిజన సంక్షేమ పాఠశాల, వసతి గృహాన్ని సందర్శించి విద్యార్థులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వసతుల కల్పనలో నిర్లక్ష్యం గురించి విద్యార్థులు ప్రత్తిపాటి ఎదుట ఏకరవు పెట్టారు. కొంతకాలంగా పలు సమస్యలతో పడుతున్న తీవ్ర ఇబ్బందుల గురించి ప్రత్తిపాటి దృష్టికి తీసుకొచ్చారు. మరుగుదొడ్ల దుస్థితి, భవనం పైకప్పు పెచ్చులూడి కిందపడుతున్నాయని, వానొస్తే నీరు కారి సతమతమవుతున్నట్లు చెప్పారు. వారి సమస్యలన్నీ సావధానంగా విన్న ఎమ్మెల్యే, పాఠశాల, వసతి గృహంలో సమస్యలు, వసతుల కల్పనపై గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సంధ్యారాణి దృష్టికి తీసుకువెళ్లారు. అక్కడి నుంచే ఆమెతో ఫోన్ లో మాట్లాడి సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని కోరారు. పాఠశాలలో విద్యా ర్థుల సంఖ్య చాలా తక్కువగా ఉందని, వారి సంఖ్యను పెంచడంపై దృష్టి సారించాలన్నారు. ఇకపై క్రమం తప్పకుండా నియోజకవర్గం పరిధిలోని అన్ని వసతి గృహా లను తరచు సందర్శిస్తుంటామని విద్యార్థులకు భరోసా ఇచ్చారు. సమస్యలు ఏమైనా ఉంటే ధైర్యంగా తమ దృష్టికి తీసుకురావాలని, బాధ్యులపై చర్యలు ఉంటాయని అధికారులనూ హెచ్చరించారు.

స్థానిక సంస్థల సమస్యలకు త్వరలో పరిష్కారం ప్రత్తిపాటి

ఆర్థికంగా ఉన్న సమస్యలు తొలగించ డంతో పాటు అభివృద్ధి కార్యక్రమా లు, జవాబుదారీతనంలో రాష్ట్ర స్థానిక సంస్థలను ముందు వరసలో నిలప డమే ముఖ్యమంత్రి చంద్రబాబు సంకల్పమని ఎమ్మెల్యే పుల్లారావు అన్నారు.

గిరిజన పాఠశాలలో తనిఖీ చేస్తున్న ఎమ్మెల్యే పుల్లారావు

మంగళవారం చిలకలూరిపేట మెయిన్ బజార్, కేబీ రోడ్డు, మార్కెట్ రోడ్డులోని మురుగు కాల్వలను ఆయన పరిశీలించారు. మురుగు కాల్వల్లో వ్యర్థాలు పేరుకుపోయి నీరు రహదారిపై పారుతుందని స్థానికులు ఆయన దష్టికి తెచ్చారు. వర్షాలు కురిసినప్పుడు మురుగు కాల్వల్లో నీరు నిలిచి చాలా అసౌకర్యంగా ఉంటుందని చెప్పారు. మురుగు కాల్వల్లో తక్షణమే వ్యర్థాలను తొలగించాలని ,కాల్వలపై ఉన్న ఆక్రమణలను కూడా తొల గించాలని, ట్రాఫిక్ సమస్య లేకుండా చర్యలు తీసు కోవాలని ఆదేశించారు. మార్కెట్ సెంటర్ పరిధిలో వాహనాల పార్కింగ్ స్థలం లేక రహ దారిపైనే నిలుపుతున్నారని, ఈ సమస్యపై కూడా దృష్టి సారించి పరిష్కరించాలని సూచించారు.

రజక వృత్తిదార్లకు సామాజిక రక్షణ చట్టం తేవాలి

మంత్రి లోకేష్‌కు ఎపి రజక వృత్తిదారుల సంఘం వినతి

ప్రజాశక్తి-తాడేపల్లి

రజక అభివృద్ధి, సంక్షేమ కార్పొరేషన్‌కు విధి విధానాలు రూపొందించి, నిధులు మంజూరు చేయాలని, 50 ఏళ్ల వయసు నిండిన ప్రతి రజక వృత్తిదారునికి వృద్ధాప్య పింఛను మంజూరు చేయాలని ఎపి రజకవృత్తిదారుల సంఘం నాయకులు కోరారు. ఈ మేరకు ఉండవల్లిలో మంత్రి లోకేష్ నిర్వహిస్తున్న ప్రజాదర్బార్‌లో మంగళవారం వినతిపత్రం అందజేశారు. సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్.భాస్కరయ్య మాట్లాడుతూ నేటికీ రజకులపై సామాజిక దాడులు, దౌర్జన్యాలు, అక్రమ కేసులు, సాంఘిక గ్రామ బహిష్కరణలు జరుగుతున్నాయని, రజక మహిళలపై అత్యాచార హత్యల నివారణకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రజకులకు సామాజిక రక్షణ చట్టం ఏర్పాటు చేయాలని కోరారు. బీసీ తరగతులకు రక్షణ చట్టం ఏర్పాటు చేస్తామని, 50 ఏళ్ల వయసు నిండిన ప్రతి వృత్తిదారునికి వృద్ధాప్య పెన్షన్ మంజూరు చేస్తామని, బిసి సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్‌కు విధివిధానాలు రూపొందించి, నిధులు

మంత్రి లోకేష్‌కు వినతిప్రతం ఇస్తున్న నాయకులు

మంజూరు చేసి వారి అభివృద్ధికి కృషి చేస్తామని, ఆదరణ పథకం ద్వారా ప్రతి వృత్తిదారునికి వృత్తి పరికరాలు అందిస్తామని ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వి.వెంకటేశ్వరరావు, నాయకులు బి.సుబ్బారావు, ఎం.సుబ్బారావు, వి.శంకర్రావు ఉన్నారు.

భూవివాదాలను త్వరగా పరిష్కరించండి : లోకేష్

భూవివాదాలపై ప్రజల నుంచి ఎక్కువ విజ్ఞప్తులు వస్తున్నందున ఆయా సమస్యల సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను మంత్రి నారా లోకేష్ ఆదేశించారు. ఉండవల్లిలోని తన నివాసంలో 28వ రోజు మంగళవారం నిర్వహించిన ప్రజాదర్బార్‌కు మంగళగిరితో పాటు రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చి తమ సమస్యలను విన్నవించారు. అమరావతి నిర్మాణం కోసం పెదవడ్లపూడికి చెందిన 40 మంది వృద్ధులు కలిసి సేకరించిన రూ.28 వేల విరాళాన్ని మంత్రికి అందజేశారు. వైసిపి అండతో మంగళగిరి పెదవడ్లపూడి గ్రామంలోని ఉప్పలపాటి చెరువు కట్టను కొంతమంది ఆక్రమించారని, దీంతో వ్యవసాయ పనులకు తీవ్ర ఆటంకం ఏర్పడుతోందని పలువురు ఫిర్యాదు చేశారు. ఆక్రమణలు తొలగించి రహదారి సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. పెద్దవడ్లపూడిలో దశాబ్దాలుగా సాగు చేసుకుంటున్న 40 ఎకరాల రైతు పట్టా భూములను 2010లో నిషేధిత జాబితాలో చేర్చడం వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, రికార్డులు పరిశీలించి 22-ఎ నుంచి తమ భూములు తొలగించాలని గ్రామానికి చెందిన బాధిత రైతులు కోరారు. చిట్యాల ఐలమ్మ రజక ఫంక్షన్ హాల్ నిర్మాణానికి ఆర్థిక సాయం చేయాలని ఉండవల్లి గ్రామానికి చెందిన రజకులు వినతిపత్రం అందజేశారు. ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్న బోధనేతర సిబ్బందికి మినిమమ్ టైం స్కేల్ వర్తింపజేయాలని కాంట్రాక్ట్ నాన్ టీచింగ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు.

జిజిహెచ్‌లో క్లిష్టమైన ఆపరేషన్ విజయవంతం

ప్రజాశక్తి-గుంటూరు

కామెర్లు, వొళ్లంతా దురద, పసుపు పచ్చని మూత్రం, తెల్లగా మల విసర్జన వ్యాధితో బాధపడుతున్న రోగికి గుంటూరు సర్జికల్ గ్యాస్ట్రో ఎంటరాలజి వైద్యులు విజయవంతంగా శస్త్ర చికిత్స చేశారని జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్‌కుమార్ తెలిపారు.

శస్త్ర చికిత్స జరిగిన రోగితో సూపరింటెండెంట్, వైద్యులు

మంగళవారం శుశ్రుత హాలులో సర్జికల్ గ్యాస్ట్రో ఎంటరాలజి విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కోటి వెంకటేశ్వరరావు తో కలిసి ఆపరేషన్ వివరాలను సూపరింటెండెంట్ వెల్లడించారు. ఏలూరు జిల్లా పెదవేగి మండలం, అమ్మపాలేనికి చెందిన వ్యవసాయ కూలీ అయిన కేతవరపు ఆంధ్రయ్య కామెర్ల వ్యాధితో ఈనెల 6వ తేదీన ప్రభుత్వ ఆసుపత్రిలో చేరారు వివిధ పరీక్షలు చేసిన వైద్యులు పాంక్రియాటిక్ కేన్సర్‌గా గుర్తించారు. ఈ ఆపరేషన్‌లో ప్రేగులను అయిదు చోట్ల జత చేయాల్సి ఉంటుంది. ఏమాత్రం ఒక పేగు అతుక్కోకపోయినా పేషంట్ ప్రాణాలకే ప్రమాదం ఏర్పడుతుంది. ఆలాంటి క్లిష్టమైన ఆపరేషన్ ఏడు గంటల పాటు ఆపరేషన్ చేసి ఎక్కడ ఇబ్బందులు లేకుండా పేగులను జత చేసుకుంటూ విప్పల్స్ ఆపరేషన్‌ను విజయవంతం చేసినట్లు సూపరింటెండెంట్ వివరించారు. ఈ ఆపరేషన్‌కు ప్రైవేటు హాస్పిటల్స్‌లో రూ.10 లక్షలకుపైగా ఖర్చవుతుందన్నారు. ఈ సందర్భంగా ఆపరేషన్ చేసిన డాక్టర్ కోటి వెంకటేశ్వరావు, మత్తు వైద్యులు పోలయ్యను ఆయన అభినందించారు.

డివిజన్ల వారీగా పారిశుధ్య కార్మికుల రేషనలైజేషన్

కార్మిక సంఘాల నాయకులు, అధికారుల సమావేశంలో కమిషనర్

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో ఉన్న వనరులతో మెరుగైన పారిశుధ్యాన్ని సాధించడానికి నగర ప్రజలతోపాటు కార్మిక సంఘాలు కూడా సహకరించాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు కోరారు. జిఎంసి ప్రధాన కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో ప్రజారోగ్య విభాగంలో చేపట్టాల్సిన అంశాలపై వివిధ కార్మిక సంఘాల నాయకులు, అధికారులతో మంగళవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. శానిటరీ డివిజన్ల వారీగా కార్మికులను రేషనలైజేషన్ చేయాల్సిన అవసరం ఉందన్నారు. జిఎంసికి కేటాయించిన ఈ-ఆటోలు, పుష్‌కాట్స్, ట్రాక్టర్లు వంటి వాటికి మరమ్మతులుంటే వెంటనే చేపడతామన్నారు. కార్మికుల హాజరు వేసే మస్టర్ పాయింట్స్‌ను కార్మికులకు అనుకూలంగా ఉండేలా తీర్చిద్దిటానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఎంహెచ్ఒ మధుసూదన్‌ను ఆదేశించారు. సచివాలయం వారీగా ఏ ప్రాంతానికి ఏ సమయంలో ప్రజారోగ్య కార్మికులు చెత్త సేకరణకు వస్తారో ప్రజలకు ముందుగానే తెలియచేస్తామన్నారు. అనంతరం కార్మిక సంఘాల నాయకుల అభిప్రాయాలను కూడా అడిగి తెలుసుకొని, మస్టర్ పాయింట్స్ వద్ద మౌలిక వసతుల కల్పన, ఇతర సూచనలను పరిగణలోకి తీసుకుంటామన్నారు. సమావేశంలో అదనపు కమిషనర్ కె.రాజ్యలక్ష్మి, డిప్యూటీ కమిషనర్లు సిహెచ్.శ్రీనివాస్, టి.వెంకట కృష్ణయ్య, డి.వెంకటలక్ష్మి, ఎస్ఇ శ్యాం సుందర్, వివిధ కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

మహిళా పారిశ్రామికవేత్తలకు పెద్దఎత్తున ప్రోత్సాహకాలు

మహిళా బిజినెస్ సమ్మిట్‌లో మంత్రి కొండపల్లి శ్రీనివాస్

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

కేఎల్ డీమ్డ్ యూనివర్సిటీలో మంగళవారం మహిళా బిజినెస్ సమ్మిట్ ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి చిన్న, మధ్యతరహా పరిశ్రమల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్, కెఎల్ యూనివర్సిటీ కార్యదర్శి కోనేరు శివకాంచనలత ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం తరఫున మహిళలకు అన్ని రంగాల్లో ప్రోత్సాహకాలు తప్పనిసరిగా ఉంటాయన్నారు. మహిళా పారిశ్రామికవేత్తలను రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున ప్రోత్సహించనుందని చెప్పారు. శివకాంచనలత మాట్లాడుతూ రాబోయే తరానికి మహిళా పారిశ్రామికవేత్తలే దిక్సూచి అన్నారు నిరుద్యోగాన్ని రూపుమాపడానికి మహిళలు నడుం బిగించాలని పిలుపునిచ్చారు ముఖ్యంగా అన్ని రంగాల్లో రాణిస్తున్న మహిళలు పారిశ్రామికవేత్తలుగా కూడా రాణించడం ఆనందదాయకం అన్నారు. సహకారం, సత్సంబంధాలు పెంపొందించుకోవడం ద్వారా పారిశ్రామిక రంగంలో అభివృద్ధి సాధించవచ్చని చెప్పారు. సదస్సు కన్వీనర్ డాక్టర్ కె.రాఘవరావు మాట్లాడుతూ ఇంటలెక్చువల్ ప్రాపర్టీస్ (ఐపి) ఫైలింగ్ యొక్క ప్రాముఖ్యత గురించి వివరించారు. కార్యక్రమంలో డి.అశోక్ కుమార్, కేంద్ర

ఎంఎస్ఎంఇ డైరెక్టర్ అశోక్ రెడ్డి, నారీ శక్తి అవార్డు గ్రహీత రమాదేవి, వర్సిటీ వీసీ జి.పార్థసారథి వర్మ, ప్రో వీసీలు డాక్టర్ ఎవిఎస్ ప్రసాద్, డాక్టర్ కె.రాజశేఖరరావు, డాక్టర్ వెంకట్రామ్, ఎంహెచ్ఎస్.డీన్ డాక్టర్ ఎం.కిషోర్‌బాబు, విద్యార్థి సంక్షేమ విభాగ ఇన్‌ఛార్జి డీన్ డాక్టర్ కెఆర్ఎస్.ప్రసాద్ పాల్గొన్నారు.

ప్రజల సమస్యలపై తక్షణమే స్పందించండి

గుంటూరు జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్

ప్రజాశక్తి-గుంటూరు

పోలీసు సిబ్బంది నిబద్ధతతో విధులు నిర్వహిస్తూ, ప్రజల సమస్యలపై వెంటనే స్పందించాలని గుంటూరు జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్ అన్నారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో ఉన్న పోలీస్ కంట్రోల్ రూమ్, క్లూస్‌టీం, ఫింగర్ ప్రింట్స్, హైవే పెట్రోలింగ్ సిబ్బందితో పోలీస్ కార్యాలయంలో ఎస్పీ మంగళవారం సమీక్షించారు. ఇల్లు విడిచి కొన్ని రోజులు బంధువుల ఇళ్లకు, దర్శనాలకు ఇతర అవసరాల కోసం వెళ్లే వారు జిల్లా పోలీస్ కంట్రోల్ రూం 8688831568కు తెలియజేస్తే వారు మళ్లీ తిరిగి వారి ఇంటికి వచ్చేవరకూ వారి ఇంటిని సిసి కెమెరాలు అమర్చి నిఘాలో ఉంచుతామని, ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నగరంలో లాక్డ్ హౌసింగ్ మోనిటరింగ్ సిస్టం (ఎల్ంఎహెచ్ఎస్), సిసి కెమెరాల పనితీరుపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. డయల్ 100లో పనిచేస్తున్న సిబ్బంది నగర ప్రజలు వారికున్న ఇబ్బందుల్లో ఫోన్ చేస్తే అప్రమత్తంగా ఉండి అధికారులకు సమాచారం అందించాలన్నారు. మహిళా భద్రతకు ప్రాధాన్యమిస్తూ వారి ఫిర్యాదులపై వెంటనే స్పందించాలని ఆదేశించారు.

నేరస్తుల పాలిటి సింహం 'రెడ్ బుక్(షాడో టీం)'

కేంద్ర సహాయ పెమ్మసాని చంద్రశేఖర్

ప్రజాశక్తి - గుంటూరు

వైసిపి పాలనలో జరిగిన అవినీతి అక్రమాలపై దర్శకులు నర్రా శివనాగు సారథ్యంలో నిర్మిస్తున్న 'రెడ్ బుక్ (షాడో టీం)' రాజకీయ నాయకుల అవినీతి అధికారుల పాలిట సింహ స్వప్నంలా మారాలని కేంద్ర గ్రామీణ అభివృద్ధి కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. నేషనల్ ఎంటర్‌టైన్‌మెంట్స్ ఆధ్వర్యంలో నిర్మించనున్న 'రెడ్ బుక్ (షాడో టీం)' చిత్ర దర్శకులు శివనాగు సోమవారం మంత్రిని ఆయన కార్యాలయంలో కలిసి సినిమా పూర్వాపరాలను వివరించారు. 25 ఏళ్ల తన సినీ ప్రస్థానంలో 18 సినిమాలకు దర్శకత్వం వహించానన్నారు. సూపర్ స్టార్ కృష్ణతో నిర్మించిన సూపర్ హిట్ చిత్రం ఈ తరం నెహ్రు, నందమూరి తారకరత్నతో దేవినేని (విజయవాడ సింహం) చిత్రాలు రాజకీయ ప్రకంపనలు సృష్టించాయని చెప్పారు. నేరాలు చేసేటప్పుడు ప్రతి ఒక్కరూ హీరోలేనని, అయితే ఇల్లీగల్ క్రిమినల్ హీరోలంతా లీగల్‌గా జీరోలయ్యే లా తమ తాజా చిత్రం ఉంటుందని చెప్పారు. చిత్రీకరణను అక్టోబర్‌లో ప్రారంభించి మూడు షెడ్యూల్లో పూర్తిచేసి జనవరిలో విడుదల చేయనున్నట్లు వివరించారు. మంత్రిని కలిసిన వారిలో కాట్రగడ్డ రామకృష్ణ, ఏనుగుల రమణ తదితరులున్నారు.

రక్తదానం, సిపిఆర్‌పై అవగాహన

ప్రజాశక్తి - పొన్నూరు

రక్తదానం, ప్రాణాపాయ పరిస్థితిలో సిపిఆర్ పై స్థానిక వెంకటేశ్వర డిగ్రీ కాలేజీలో అవగాహన సదస్సు రెడ్‌క్రాస్ సొసైటీ, రోటరీ క్లబ్ ఆఫ్ పొన్నూరు సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. గుంటూరు రెడ్‌క్రాస్ సొసైటీ కో-ఆర్డినేటర్ షేక్ జానీ రసూల్ మాట్లాడుతూ రక్తదానం చేయడం ద్వారా ఆపదలో ఉన్నవారికి ప్రాణ రక్షణ కల్పించడం సామాజిక బాధ్యతగా గుర్తించాలన్నారు. రక్తదానంపై ఉన్న అపోహలను తొలగించి ప్రతి ఒక్కరూ రక్తదానాన్ని చేయాలని సూచించారు. ఊపిరాడని పరిస్థితుల్లో అపస్మారక స్థితిలో ఉన్న వ్యక్తులను ఏ విధంగా సిపిఆర్ చేయడం ద్వారా తిరిగి కోలుకునే విధంగా చేయాలో ప్రయోగాత్మకంగా వివరించారు. కార్యక్రమంలో డాక్టర్ రవి రాకేష్ దేవ్, ఎన్.బాలకృష్ణ, కాలేజీ సిబ్బంది పాల్గొన్నారు.

పశుపోషకులకు మందులు పంపిణీ చేస్తున్న ఏడిఏ

పాడి గేదెలతో ఆర్థికాభివృద్ధి

ప్రజాశక్తి - ఈపూరు

పశుపోషణ ద్వారా కుటుంబాలు ఆర్థికాభివద్ధి సాధించవచ్చని పశుసంవర్ధక శాఖ ఏడిఏ శ్రీనివాసమూర్తి అన్నారు. మండలంలోని కొండ్రముట్ల గ్రామం పశు వైద్యశాలలో పశుసంవర్ధక శాఖ జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో గర్భకోశ వ్యాధుల చికిత్సా శిబిరాన్ని మంగళవారం నిర్వహించారు. గర్భకోశ వ్యాధి చికిత్స నిపుణులు రాజుపాలెం ఏడిఏ జి.వీరయ్య 35పాడి గేదెలకు చికిత్స చేశారు. అనంతరం పశుపోషకులకు ఉచితంగా మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పశువైద్యాధికారి గోపాల్ నాయక్, పశుసంవర్ధక సహాయకులు పాల్గొన్నారు.

ఘనంగా రాజీవ్‌గాంధీ 81వ జయంతి

ప్రజాశక్తి - చిలకలూరిపేట

ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశానికి పిన్న వయసులోనే ప్రధాన మంత్రిగా అత్యధిక మెజారిటీతో ఎన్నికైన ఆదర్శ ప్రజా పాలకుడు రాజీవ్‌గాంధీ అని రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి చిలకలూరిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి ఎం.రాధాకృష్ణ అన్నారు. మాజీ ప్రధాని భారతరత్న రాజీవ్ గాంధీ 81వ జయంతి కార్యక్రమాన్ని స్థానిక కాంగ్రెస్‌పార్టీ ప్రధాన కార్యాలయంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర కాంగ్రెస్ మైనారి టీసెల్ కార్యదర్శి షేక్ నస్రుద్దీన్ అధ్యక్షత వహించారు. జిల్లా కాం గ్రెస్ ఉపాధ్యక్షులు చేరెడ్డి శ్రీరాంరెడ్డి కిసాన్ సెల్ అధ్యక్షులు సుంకర హరి బాబు, యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు ఇంటూరి భవాని వెంకటేష్ పూలమాలలు వేసి జయంతి జేజేలు పలికారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి హాజీ షేక్ సలాం రాష్ట్ర కార్యదర్శి షేక్ నసురుద్దీన్ జిల్లా కాంగ్రెస్ బి.సి విభాగం అధ్యక్షుడు ఆకవరపు పూర్ణచంద్రరావుతో పాటు ముఖ్య నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-సత్తెనపల్లి

భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 81 వ జయంతి వేడుకలు సత్తెనపల్లి పట్టణంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి మరియు రైల్వే స్టేషన్ దగ్గరలో ఉన్న రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు దాసరి జ్ఞానరాజ్‌పాల్ ఈ కార్యక్రమంలో పిసిసి కార్యదర్శి మాదశెట్టి వేదాద్రి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు షేక్ చాంద్ బాషా, ముప్పాళ్ళ మండలం నాయకులు కోట ఆనంద్, బీసీ సెల్ నాయకులు మంగళపురి శంకర్రావు, కాంగ్రెస్ నాయకులు జెట్టి శేఖర్, సేవాదళ్ నాయకులు సిద్ధల మోహన్ రావు, షేక్ మస్తాన్ వలి, హైదర్,కోటపాటి సాంబశివరావు, గుజ్జర్లపూడి అబ్రహం, మెకానిక్ శివ, మీసాల శంకర్, బొడ్డేటి రవితేజ తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

వరిలో కాండం తొలిచే పురుగు నివారణ ముఖ్యం

సంతగుడిపాడు గ్రామంలో నాట్లు వేస్తున్న దృశ్యం

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

వరిలో నారుమడి దగ్గర నుండి పైరు పాలు పోసుకునే దశ వరకూ వ్యాపించే కాండం తొలిచే పురుగు నివారణపై నిర్లక్ష్యం తగదని పురుగు సోకిన ప్రాథమిక దశ నుంచే సమగ్ర యాజమాన్యం చర్యలు తీసుకోవడం వల్ల పంటను కాపాడుకోవచ్చని రొంపిచర్ల మండల వ్యవసాయ శాఖాధికారి పి.విజయభాస్కర్ పేర్కొన్నారు. ప్రస్తుతం రైతులు వరి సాగుకు నారు మడులు సిద్ధం చేస్తున్న నేపథ్యంలో మండలంలో విస్తృతంగా పర్యటిస్తూ వరి సాగులో చేపట్టాల్సిన యాజమాన్య చర్యలు వివరించారు. వరిలో ప్రధానంగా కాండం తొలిచే పురుగు వలన వాటిల్లే నష్టాలను, సమగ్ర యాజమాన్య చర్యలు చేపట్టకపోతే తీవ్ర నష్టాన్ని కలిగిస్తుందని కాండం తొలిచే పురుగు ఉధృతి పెరిగితే దిగుబడిపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉందన్నారు.

పురుగు జీవిత చక్రం

ఒక్కొక్క గుంపునకు 20 నుంచి 80 గుడ్ల వరకు ఉంటాయి. తల్లి పురుగు కనీసం 300 గుడ్ల వరకు పెడుతుంది. ఈ గుడ్లు ఐదు నుంచి ఏడు రోజులు పొదిగాక పురుగులు బయటకు వస్తాయి. ఇక లార్వా దశ పూర్తికాలం 30 నుంచి 40 రోజులు ఉంటుంది. పూర్తి జీవితచక్రానికి పట్టే రోజులు 50 నుంచి 70 రోజులుగా చెప్పవచ్చు.

పసుపు రంగులో పురుగు

తల్లి పురుగు పసుపు రంగులో ఉండి రెక్కల మధ్యలో నల్లటి మచ్చలు, ఉదరం చివర పట్టు వంటి వెంట్రుకలను కుచ్చుగా కలిగి ఉంటుంది. మగ పురుగైతే పరిమాణంలో ఆడ పురుగుకంటే చిన్నగా, గోధుమ వర్ణాన్ని పోలి ఉంటుంది. పైరు చిరు పొట్ట దశ ఏర్పడిన తరువాత పురుగు ఆశిస్తే వెన్నులో నుంచి గింజలకు పోషకాలు అందక ధాన్యపుగింజలు తాలుగా మారతాయి. తల్లిరెక్కల పురుగు గుడ్లను ఆకు చివరి పైభాగంలో గుంపుగా మొక్క పైభాగంలో చేరి ఆకు తొడిమ పైనున్న పత్రహరితాన్ని గోకి తింటాయి. పూర్తిగా ఎదిగిన ఈ పురుగు వరి లోపల కోశస్థ దశకు చేరుకుంటాయి. పైరు పిలకలు వేసే దశలో గుడ్ల నుంచి వెలువడిన వెంటనే మొదటిదశ పిల్ల పురుగులు ఆకు కొమ్మును చేరుకుని, అక్కడ పత్రహరితాన్ని గోకి తింటాయి. పంటలో ఈ పురుగు చేసే నష్టం వల్ల మొక్క ఆకులు తెల్లని చారలుగా ఏర్పడతాయి. ఈ పురుగు కాండం లోపలికి చేరి కణజాలాన్ని తినడంతో ముువ్వ ఆకులు విడిపడక ముువ్వకుళ్లు ఏర్పడుతుంది.

నారుమడి నుంచే యాజమాన్య చర్యలు

వరినారు పెంచే నేలను దమ్ముచేసి చదును చేయాలి. నీరు పెట్టటానికి, తీయటానికి వీలుగా ఏర్పాటు చేసుకోవాలి. ఐదు సెంట్ల నారుమడికి రెండు కిలోల నత్రజని (1కిలో విత్తనం చల్లేముందు, మరో కిలో విత్తిన 12-14 రోజులకు), 1 కిలో భాస్వరం, 1 కిలో పొటాష్ నిచ్చే ఎరువులను దుక్కిలో వేసుకోవాలి. నారు తీయడానికి వారం ముందే కార్బోఫ్యూరాన్ గుళికలను సెంటు భూమికి 150 గ్రాముల చొప్పున నీటిలో ఇసుకతో కలిపి నారుమడిలో చల్లడంతో నాటేటప్పుడు నారుకట్టల చివర్లు తుంచివేయాలి. చదరపు మీటరుకు ఒక తల్లి రెక్క పురుగు లేదా గుడ్ల సముదాయం లేదా ఐదు శాతం మొక్క చచ్చిన కర్రలు ఉంటే పురుగు మందులను వాడాలి.

కాండం తొలుచు పురుగు నివారణా చర్యలు

వరి పిలకలు తొడిగే దశలో ఎకరానికి ఒక లీటరు నీటికి క్లోరీఫైరీపాస్ 2.5 మి.లీ లేదా పాస్ఫామిడాన్ 2మ కలిపి స్ప్రే చేస్తే నివారణ చేయవచ్చు. అంకురం దశలో 10 నుంచి 15 రోజుల సమయంలో ఎకరానికి కార్బోఫ్యూరాన్ 3జి గుళికలు 10 కిలోలు లేదా లేదా 4జి గుళికలు

నారుమడుల వద్ద సూచనలిస్తున్న ఏఓ పి.విజయ భాస్కర్

ఎకరానికి ఎనిమిది కిలోల చొప్పున చల్లుకోవాలి. పురుగు మందులైతే ఎకరానికి లీటరు నీటికి క్లోరీఫైరీపాస్ 2.5 మి.లీ లేదా ఎస్పేట్ 1.5 గ్రాములు లేదా కాట్రాఫ్ హైడ్రోక్లోరైడ్ రెండు గ్రాముల చొప్పున పిచికారీ చేయాలి.

ఆలస్య వరినాట్లు-తీసుకోవాల్సిన జాగ్రత్తలు

ఆలస్యంగా వరి నాట్లు వేసిన ప్రాంతాల్లో 20 రోజులకు గడ్డి జాతి కలుపు మొక్కలు ఎక్కువ ఉన్నట్లయితే సైహలోఫాస్ బ్యుటైల్ 10 శాతం 2 మి.లీ ఒక లీటరు నీటికి లేదా బిస్పైరిబాక్ సోడియం 10శాతం ద్రావకం లీటరు నీటికి 0.4 మి.లీ చొప్పున ఎకరానికి 200 లీటర్ల వరకు పిచికారీ చేసుకోవాలి. వెడల్పు ఆకుజాతి కలుపు మొక్కలున్నట్లయితే నాటిన 20-25 రోజులలోపు ఎకరానికి 400 గ్రాములు 2,4 డి. సోడియం సాల్ట్ 80 శాతం పొడి మందును 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారీ చేయాలి. ఆలస్యంగా వరినాట్లు వేసిన పొలంలో ఆకు మీద తుప్పు మచ్చలు ఉండి మొక్క గిడసబారిపోతుంది. ఎరువులు చల్లినా ఎదగకపోయినప్పుడు జింకు లోపంగా నిర్ధారించుకుని రెండు గ్రాముల జింకు సల్ఫేట్ ఐదు రోజుల వ్యవధిలో రెండుసార్లు విధిగా పిచికారీ చేయాలి.

అగ్గి తెగులు నివారణకు

అగ్గితెగులు నివారణకు లీటరు నీటికి ట్రైసైక్లోజోల్ 75 శాతం 0.6 గ్రాములు లేదా ఐసోప్రోథియోలిన్ 40శాతం, 1.5 మి.లీ లేదా కాసుగామైసిన్ 3 ఎస్.ఎల్. 2.5 మి.లీ కలిపి పిచికారీ చేసుకోవాలి. సలహాలు, సూచనలకు రైతు సమాచార కేంద్రం టోల్‌ఫ్రీ నెం.155251, 8331056943 సంప్రదించాలని తెలియజేశారు.

పరిశుభ్రత పాటిస్తే దోమల నివారణ సాధ్యమే

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

దోమకాటుతో వచ్చే వ్యాధులపై జాగ్రత్తలు పాటించాలని సత్తనపల్లి మలేరియా సబ్‌యూనిట్ అధికారి బిపి.చంద్రశేఖర్ విజ్ఞప్తి చేశారు. మంగళవారం ప్రపంచ దోమల దినోత్సవం సందర్భంగా సత్తెనపల్లి పట్టణంలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో దోమకాటుతో సంక్రమించే వ్యాధులు, వాటి నివారణకు తీసుకోవాల్సిన చర్యలు గురించి మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ అనాఫిలస్ జాతి ఆడ దోమ కుట్టడం వల్ల మలేరియావ్యాధి వస్తుందని బ్రిటిష్ డాక్టర్ సర్ రోనాల్డ్ రాస్ చెప్పారన్నారు. మలేరియా సూక్ష్మ క్రిమి వివిధ జీవిత చక్రాలను సూక్ష్మంగా కనుగొని తద్వారా దాని నివారణాచికిత్సకు కారకులయ్యారని బాలికలకు వివరించారు. బ్రిటిష్‌డాక్టర్‌ను స్మరించు కుంటూ ఆగస్టు 20న ప్రపంచ దోమల దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని పేర్కొన్నారు. వారానికి ఒకసారి నీటిని నిల్వ చేసే పాత్రలను, తొట్టులను ఖాళీ చేసి ఆరబెట్టాలని సూచించారు. దోమలు కుట్టకుండా లోతెరలు వాడాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఎమ్.ప్రసన్న రాణి, బయాలజీ ఉపాధ్యాయురాలు బేబీభార్గవి, ఎఎన్ఎమ్ రాజమ్మ, ఆరోగ్య పర్యవేక్షకులు బి.రోశయ్య, రాజేష్ పాల్, నాగమల్లేశ్వరరావు, ఆరోగ్య కార్యకర్తలు ఎస్ఎమ్ .హుస్సేన్, షేక్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు

ప్రజాశక్తి - మాచర్ల రూరల్: దోమలను నివారించినట్లైతే విషజ్వరాలకు దూరంగా ఉండవచ్చని మలేరియా యూనిట్ అధికారి డి.లక్ష్మయ్య అన్నారు. ప్రపంచ దోమల దినోత్సవం సందర్భంగా స్థానిక

అర్బన్‌హెల్త్‌సెంటర్స్‌లో ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా యూనిట్ అధికారి లక్ష్మయ్య మాట్లాడుతూ దోమల ప్రేగులలో మలేరియా పరాన్న జీవిని డాక్టర్ రోనాల్డ్‌రాస్ కనుగోన్నట్లు తెలిపారు. మలేరియా వ్యాధి దోమల ద్వారా వ్యాపిస్తుందన్నారు. అర్బన్ హెల్త్‌సెంటర్ వైద్యాధికారి శివలీల మాట్లాడుతూ మలేరియా ప్రాణాంతక వ్యాధి అని అన్నారు. ప్రజలందరు అప్రమత్తంగా ఉండాలన్నారు జ్వరం వస్తే డాక్టర్‌ను సంప్రదించాలనారు. ప్రతి శుక్రవారాన్ని డ్రైడేగా పాటించమని సూచించారు. అర్బన్ హెల్త్ సెంటర్స్, మలేరియా యూనిట్ సిబ్బంది పాల్గొన్నారు.

పారిశుధ్య పనుల్లో సమస్యలు చెప్పండి

ప్రజాశక్తి - మాచర్ల : పారిశుధ్య పనులలో సమస్యలుంటే చెప్పాలని కమిషనర్ దేవళ్ళ వెంకటదాసు అన్నారు. మంగళవారం ఉదయం పట్టణంలోని ప్రధాన వీధులలో పారిశుధ్యం పనులను ఆయన పర్యవేక్షించారు. తమ సిబ్బంది ప్రతి రోజూ ఇంటింటికి వెళ్ళి వ్యర్థాలను సేకరించి డంపింగ్ యార్డుకు తరలిస్తున్నారని అన్నారు. మురుగు కాలువలను క్రమపద్ధతిలో తొలగిస్తున్నట్లు తెలిపారు. ఎక్కడైనా లోపాలుంటే తమ దృష్టికి తీసుకోస్తే సమస్యలను పరిష్కరిస్తామన్నారు.

సికింద్రాబాద్ ప్యాసింజర్‌కు హాల్టు కల్పించాలి

ప్రజాశక్తి - పెదకూరపాడు : రేపల్లె నుండి సికింద్రాబాద్ వెళ్లే ప్యాసింజర్ రైలుకు మరియు పల్నాడు ఎక్స్ప్రెస్ రైలుకు పెదకూరపాడులో హాల్ట్ కల్పించాలని జిల్లా రైతు సంఘం సహాయ కార్యదర్శి దర్శి శేషారావు కోరుతూ సంతకాల సేకరణ చేపట్టారు. మంగళవారం వివిధ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో అబ్బరాజుపాలెం, 75 తాళ్లూరు, పెదకూరపాడులో కార్యక్రమంలో శ్రీనివాస్ రెడ్డి ,భాస్కరు పాల్గొన్నారు

మాచర్ల అభివృద్ధికి మంత్రి లోకేష్ హామీ

ప్రజాశక్తి - మాచర్ల: మాచర్ల నియోజకవర్గ అభివృద్ధికి సహకారం అందిస్తానని ఎంఎల్‌ఏ జూలకంటి బ్రహ్మానందరెడ్డికి మంత్రి నారా లోకేష్ హామీ ఇచ్చారు. మంగళవారం మంత్రి లోకేష్‌ను ఆయన నివాసంలో ఎం.ఎల్.ఎ జూలకంటి బ్రహ్మానందరెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ సమస్యలను మంత్రి లోకేష్‌కు బ్రహ్మానందరెడ్డి విన్నవించారు. సమస్యలు విన్న మంత్రి లోకేష్ సమస్యల పరిష్కారంకు సానుకూలంగా స్పందించారు.

మేనేజ్‌మెంట్ వారీగా సర్దుబాటు చేయాలి

ప్రజాశక్తి - చిలకలూరిపేట

మున్సిపల్ మేనేజ్‌మెంట్ వారీగా సర్దుబాటు చేయాలనీ రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం ఎస్టియు డిమాండ్ చేస్తోందని రాష్ట్ర డైరీ కమిటీ కన్వీనర్ పోటు శ్రీనివాసరావు మంగళవారం అన్నారు. మండల విద్యా శాఖాధికారి కె.లక్ష్మికి ఎస్టీయూ పట్టణ శాఖ ఆధ్వర్యంలో వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా పరిషత్, మండల పరిషత్, మున్సిపల్, మేనేజ్‌మెంట్ వారీగా ఉపాధ్యాయుల సర్దుబాటు చెయ్యాలని సూచించారన్నారు. మున్సిపల్ పాఠశాలలలో జీవో 117 ప్రకారము ఎలాంటి ప్రమోషన్లు గతంలో జరగలేదన్నారు. అదేవిధంగా మున్సిపల్ ఉపాధ్యాయులకు ఆ జీవో వర్తిస్తుందని చెప్పలేదని కావున మున్సిపల్ పాఠశాలలను సర్దుబాటు ప్రక్రియ నుంచి మినహాయించాలని డిమాండ్ చేస్తుందన్నారు. పల్నాడు జిల్లా కార్యదర్శి వినుకొండ అక్కయ్య, పట్టణ అధ్యక్షులు మేకల కోటేశ్వర రావు, ప్రధాన కార్యదర్శి వడ్లాన ప్రకాష్ పాల్గొన్నారు

ప్రజాశక్తి 7
గుంటూరు జిల్లా
బుధవారం 21 ఆగస్టు 2024

దోమల నియంత్రణకు ఆధునిక పద్ధతులు

ప్రజాశక్తి-మంగళగిరి

దోమల వృద్ధిని నియంత్రించడానికి అన్నిరకాల చర్యలు తీసు కుంటున్నా మని, నీటి కుంటల్లో దోమ లార్వాలను నాశనం చేయడానికి డ్రోన్లతో మందును పిచికారి చేస్తున్నట్లు మంగళగిరి,తాడేపల్లి నగరపాలక సంస్థ అధికారులు మంగళవారం తెలి పారు. నగరంలోని రాజీవ్ గృహ కల్ప, టిడ్కో గృహాల్లో, తాడేపలిలోని నులక పేట ప్రాంతాల్లో నీటి కుంటలు, నీటి నిల్వ ప్రాంతాల్లో డ్రోన్ల సాయంతో వెక్టోబాక్ బయోలాజికల్ ఇన్సెక్టిసైడ్ మందును పిచికారీ చేశారు. మనుషులు వెళ్లలేని నీటి కుంటలు, నిల్వ నీటి ప్రాంతాల్లో డ్రోన్ల సాయంతో మందును పిచికారీ చేస్తున్నామన్నారు. నిల్వ నీటిలోని దోమ లార్వాలను నాశనం చేయడం ద్వారా దోమల పెరుగుదలను నియంత్రించవచ్చన్నారు. అధి కారులు గుర్తించిన దోమల వద్ధి ఎక్కువగా ఉన్న బ్లాక్ స్పాట్ ప్రాంతాల్లో డ్రోన్ల సాయంతో దోమ లార్వాల నియంత్ర ణకు మందులను పిచికారీ చేస్తున్నట్లు చెప్పారు. ప్రతి పదిహేను రోజులకోసారి ఈ ప్రక్రియను కొనసాగించనున్నట్లు కార్పొ రేషన్ కమిషనర్ ఆలిం భాష తెలిపారు. దోమల నివారణకు ప్రత్యేక కార్య చరణ చేపడుతున్నట్టు తెలిపారు. మంగళగిరి ప్రాంతాల్లో ఎక్కువగా నీరు నిలిచిన పెద్ద ఖాళీ స్థలాల్లో డ్రోన్స్ ద్వారా యాంటీ లార్వా యాక్టివిటీస్ కు సంబంధించి.. స్ప్రేయింగ్ చేసే విధానాన్ని పరిశీలించారు. నగరంలో సుమారు 32.5 ఎకరాల్లో ఉన్న లోతట్టు ప్రాంతాల్లో ఈ యాంటీ లార్వా యాక్టివిటీస్ చేపడతామని తెలిపారు. నగర ప్రజలు కూడా తమకు సహకరించాలని, ముఖ్యంగా ఖాళీ స్థలాల యజమానులు తమ తమ స్థలాల్లో నీరు నిలిచిపోకుండా చర్యలు చేపట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ లక్ష్మీపతి రావు, ఎంపీహెచ్ఈఓ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

మలేరియా సబ్ యూనిట్ అధికారుల ర్యాలీ

ప్రపంచ దోమల దినోత్సవం సందర్భంగా మంగళ వారం మంగళగిరిలో మలేరియా సబ్ యూనిట్ ఆధ్వ ర్యంలో ర్యాలీ జరిగింది. ఈ సందర్భంగా పలువురు మలేరియా డాక్టర్లు మాట్లాడుతూ ప్రపంచ దోమల దినోత్సవం సందర్భంగా దోమల నివారణకు ప్రతి ఒక్కరు చర్యలు తీసుకోవాలని వారు కోరారు. మలేరియా, డెంగీ వ్యాధి లక్షణాలు కనపడిన వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను గాని, అర్బన్ కేంద్రాలను గాని వెళ్లి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఆయా కేంద్రాల్లో ఉచి తంగా మందులు, ఉచితంగా పరీక్షలు చేస్తారని చెప్పారు.

దోమల నియంత్రణకు డ్రోన్ ద్వారా స్ప్రే చేసే విధానాన్ని పరిశీలిస్తున్న అధికారులు

బాల్య వివాహాలు చేసుకుంటే జైలుకే

ప్రజాశక్తి-తాడికొండ

బాల్యవివాహాలు చట్టరీత్యా నేరమని సీడీపీఓ పి.ప్రసూన అన్నారు. మంగళవారం తాడికొండలోని జివివి ఉన్నత పాఠశాలలో బాల్య వివాహాలను నిరోధించడంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ వివాహ వయసు మగ పిల్లలకు 21 ఆడపిల్లలకు 18 అని, అంతకన్నా ముందు వివాహం జరిగితే అది బాల్య వివాహమేనని, ఇలా చేస్తే రెండేళ్ల జైలు శిక్ష, ఒక లక్ష వరకు జరిమానా విధించే అవకాశం ఉందని అన్నారు. బాల్య వివా హాలు జరుగుతున్న సమాచారం తెలిస్తే చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098, పోలీస్ 100, ఉమెన్ హెల్ప్ లైన్ 181 నంబ ర్లకు ఫోన్ చేయాలని, సమాచారం అం దించిన వారి వివ రాలు గోప్యంగా ఉంచు తారన్నారు. పాఠ శాల ప్రధానో పాధ్యా యులు ఏవి వరప్రసాద్ ఐసిడిఎస్ సూప ర్వైజర్ శ్రీలత, అంగ న్వాడీ కార్యకర్త ఎంవి సుబ్బాయమ్మ పాల్గొన్నారు.

స్పెషల్ సమరీ రివిజన్‌పై అవగాహన

ప్రజాశక్తి-తెనాలి

ఓటర్ జాబితా స్పెషల్ రివిజన్ సమ్మరీ పై మంగళవారం పురపాలక సంఘ కార్యాలయంలో బూత్ లెవెల్ అధికారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. మంగళవారం నుంచి అక్టోబర్ 18 వరకు రివిజన్ జరుగుతుందని కమిషనర్ బి శేషన్న చెప్పారు. బిఎల్‌ఓలు డోర్ టు డోర్ తిరిగి సర్వే నిర్వ హిస్తారని కుటుంబ సభ్యుల ఓటు వివరాలను పరిశీలిస్తార న్నారు. ఒక కుటుంబానికి చెందిన ఓటర్లు అందరూ ఒకే బూత్‌లో ఓటు హక్కు కలిగి ఉండేలా బి ఎల్ వో లకు, సూప ర్వైజర్లకు సూచించినట్లు కమిషనర్ చెప్పారు.

కౌలు రైతుల రక్షణ, సంక్షేమానికి ప్రత్యేక నిధి ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి-మంగళగిరి: టిడిపి కూటమి ప్రభుత్వం నూత నంగా తీసుకు వస్తున్న కౌలురైతుల చట్టంలో కౌలురైతుల సంక్షేమం,కౌలురైతుల రక్షణ కోసం సమగ్రమైన కౌలుచట్టం తీసుకు రావాలని ఆంధ్ర ప్రదేశ్ కౌలురైతుల సంఘం ప్రధాన కార్యదర్శి పి.జమలయ్య , సంఘం రాష్ట్ర నాయకులు కంజుల విఠల్ రెడ్డి, పివి జగ న్నాథం ,పెయ్యల వెంకటేశ్వరరావు యార్లగడ్డ వెంకటేశ్వరరావు లతో కూడిన ప్రతినిధి బృందం రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. మంగళవారం స్థానిక ఐహెచ్‌సి భవన్‌లోని వ్యవసాయశాఖ రాష్ట్ర కార్యాలయంలో జాయింట్ డైరెక్టర్ వల్లూరి శ్రీధర్‌కు వినతిపత్రం అందజేశారు.

డయేరియాపై అవగాహన సదస్సు

ప్రజాశక్తి-తెనాలిరూరల్

తెనాలి మండలం పెదరావూరు గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో డయేరియాపై మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి సరళ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జల జీవన మిషన్ డిపిఎంయు జిల్లా కోఆర్డినేటర్ పి తేజ్ సంగీత్ విద్యార్థులతో మాట్లాడుతూ ఆహారానికి ముందు చేతులను సబ్బుతో శు భ్రం చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. పౌష్టిక ఆహారంతో పాటు వేడి పదార్థాలను తీసుకోవాడం అలవాటు చేసుకోవాలన్నారు. క్రిమికీటకాలు వాలిన ఆహార పదార్థాలను తినొద్దని, గోరువెచ్చటి నీటిని తాగడం ద్వారా జీర్ణ వ్యవస్థ సక్రమంగా పనిచేస్తుందని చెప్పారు. పరిసరా లను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా డయేరియా లాంటి సీజనల్ వ్యాధుల నుండి విముక్తి పొందవచ్చన్నారు. బ్లీచింగ్ పౌడర్ తో క్లోరినేషన్ చేసిన నీటిని మాత్రమే తాగాలన్నారు. అతిసారా వ్యాధిగ్రస్తులు వైద్యులను సంప్ర దించి తగిన చికిత్స తీసుకోవాలని సూచించారు. సర్పంచి కాకి రమాదేవి మాట్లాడుతూ గ్రామంలో డయేరియా వ్యాధి లాంటి సీజనల్ వ్యాధులు రాకుండా గ్రామపరిధిలో చైత న్యం కల్పిస్తున్నామని అన్నారు. వ్యక్తి గత పరిశుభ్రతపై ప్రాక్టి కల్ తరగతులు నిర్వహిస్తున్నామని తెలిపారు. కమ్యూనిటీ హెల్త్ అధికారి లక్ష్మికళ, జ్యోతి, దీపిక మాట్లాడారు.

వ్యక్తిగత పరిశుభ్రతపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న సిబ్బంది

స్థల పరిశీలనకు వచ్చిన అధికారులు

మొక్కలు నాటేందుకు స్థల పరిశీలన

ప్రజాశక్తి-దుగ్గిరాల

గుంటూరు జిల్లాలో మొక్కలు నాటే కార్యక్రమం పరిశీలనలో భాగంగా మంగళవారం జిల్లా పరిషత్ సీఈవో వసంత రాయుడు డిపిఓ కుసుమ శ్రీదేవి మండల కేంద్రం దుగ్గిరాలలో పర్యటించారు. ఈ నెల 24వ తేదీ రాష్ట్రవ్యాప్తంగా మొక్కలు నాటే కార్యక్రమంలో భాగంగా గుంటూరు జిల్లాలో దుగ్గిరాల ప్రత్తిపాడు మండలాలను ఎంపిక చేసినట్లు వారు తెలిపారు.

మొక్కలు నాటే కార్య క్రమంలో తాము కూడా భాగస్వాములై మొక్కలు అంది స్తామని స్థానిక కాంటినెంటల్ కాఫీ ఫ్యాక్టరీ యాజ మాన్యం దుగ్గిరాలనికి చెందిన స్వచ్ఛంద సేవా సంస్థ దోస్త్, స్థానిక ఇన్సాన్ గ్యాస్ కంపెనీ యాజమాన్యం ముందుకు వచ్చారు. డిగ్రీ కళాశాల సమీపంలో మొక్కలు నాటేందుకు ఆ పరిసర ప్రాంతాలు శు భ్రం చేయాల్సిందిగా అధికారులు సర్పంచ్ బాణావత్ ఖుషి బాయ్‌ని కోరారు. కార్యక్రమంలో ఈవోపీఆర్డీ పి శ్రీనివాసరావు దోస్త్ సభ్యులు గూడూరు వెంకటరావు గద్దె శ్రీనివాస్ గ్రామ కార్యదర్శి శరత్, బాణావత్ వెంకటేశ్వర నాయక్ పాల్గొన్నారు.

నాటక రంగానికి నాసరయ్య సేవలు గొప్పవి

ప్రజాశక్తి-తెనాలి

నాటక రంగానికి నాసరయ్య అందించిన సేవలు గొప్పవని పలువురు కళాకారులు కొనియాడారు. స్థానిక గాంధీ నగర్ లోని సిపిఐ కార్యాలయంలో రంగస్థల కళాకారుడు కన్నెగంటి నాసరయ్య వర్ధంతి సభ మంగళవారం నిర్వహించారు. తొలుత నాసరయ్య చిత్రపటానికి కళాకారులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రంగస్థలంలో నాసరయ్యతోపాటు ఉన్న కళాకారులు ఎంతోమంది సినీ రంగంలో రాణిస్తున్నారన్నారు. బుర్రకథ దళాన్ని ఏర్పాటు చేసుకుని నాసరయ్య అనేక ప్రదర్శనలు ఇచ్చారని, దశాబ్ద కాలం పాటు సాంఘిక నాటక రంగంలోనూ నాసరయ్య విశేష సేవలందించారని కొనియాడారు. కార్యక్రమంలో దర్శకులు దిలీప్ రాజా, జి సుబ్బారావు, బొల్లి ముంత కష్ణ, బి నాగమణి హైమావతి ఆర్ రమేష్ పి సుబ్బారావు పాల్గొన్నారు.

నాసరయ్య చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కళాకారులు



మృతుడు మోర్ల వెంకటేశ్వరరావు భార్య లక్ష్మికి నగదు జమ చేసిన బ్యాంకు పత్రాలను అందిస్తున్న విద్యుత్ అధికారి ఎ. సత్యనారాయణ

విద్యుత్ ప్రమాద బాధిత కుటుంబానికి రూ.5 లక్షల నగదు జమ

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

గత మార్చి 28న ఎంటి ఎం సి పరిధిలోని ఇప్పటం గ్రామానికి చెందిన మోర్ల వెంకటేశ్వరరావు తాటి చెట్టు ఎక్కి, తాటాకులు కోస్తూ, విద్యుత్ ప్రమాదానికి గురై మృతి చెందాడు. ఉపాధి కోల్పోయిన ఆ కుటుంబానికి ఆదుకునే నిమిత్తం విద్యుత్ శాఖ అధికారులు మంగళవారం వెంక టేశ్వరరావు భార్య మోర్ల లక్ష్మి ఎకౌంట్లో ఐదువేల రూపాయల నగదు జమ చేశారు. ఈ విషయాన్ని మంగళగిరి విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అక్కల సత్య నారాయణ తెలిపారు.

చేనేత నాయకులు నాగభూషణం, నరసింహారావుకు నివాళి

ప్రజాశక్తి-మంగళగిరి

చిమ్మన నాగభూషణం, అందే నరసింహారావుల వర్ధంతుల సందర్భంగా మంగళగిరి పట్టణంలోని సిపిఐ పార్టీ కార్యాలయంలో మంగళవారం నివాళులర్పిం చారు. ఈ వర్ధంతి కార్యక్రమానికి దొడ్డి ఈశ్వరరావు అధ్యక్షత వహిం చారు. ముందుగా చిమ్మన నాగభూషణం చిత్రపటానికి ఆల్ ఇండియా వివర్స్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు బండారు ఆనంద ప్రసాద్ పూలమాలవేసి ఘనంగా నివాళులర్పిం చారు. అందే నరసింహారావు చిత్రపటానికి సిపిఐ నియో జకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిల్లలమర్రి నాగేశ్వరరావు, ఆల్ ఇండియా వివర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పప్పు రాజారావు, ఉపాధ్యక్షులు రామ నాథం పరమేశ్వరరావు, రాష్ట్ర సమితి సభ్యులు మండెం సూరి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

మాజీ ప్రధాని రాజీవ్ గాంధీకి నివాళి

ప్రజాశక్తి-మంగళగిరి

మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకొచ్చి, బడుగు బలహీన వర్గాలకు పెద్దపీట వేసి, దేశం కోసం ప్రాణత్యాగం చేసిన గొప్ప నాయ కుడు రాజీవ్ గాంధీ అని మంగళగిరి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కంతేటి జీవన్ సాగర్ అన్నారు. మంగళవారం మంగళగిరి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షులు కంతేటి జీవన్ సాగర్ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు నిర్వ హించారు. ముందుగా రాజీవ్ గాంధీ చిత్రపటానికి నేతలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

జీవన నైపుణ్యాలు మార్గదర్శకాలపై అవగాహన

ప్రజాశక్తి-మంగళగిరి

మంగళగిరి పట్నం రత్నాల చెరువు లోని బిఎన్ఆర్ స్కూల్లో గుడ్ షెఫర్డ్ స్వచ్ఛంద సేవా సంస్థ చైల్డ్ ప్రొటెక్షన్ ప్రాజెక్ట్ ఇంచార్జ్ సిస్టర్ లత ఆధ్వర్యంలో మంగళవారం జీవన నైపుణ్యాలు, మార్గదర్శకాలు అనే అంశంపై బాల బాలికలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

గోలిలోని పాఠశాలలో సిబ్బందితో మాట్లాడుతున్న కలెక్టర్

గుడ్డు సైజు ఎందుకు తగ్గింది : పల్నాడు కలెక్టర్

ప్రజాశక్తి-పిడుగురాళ్ల, రెంటచింతల

గురజాల, రెంటచింతల మండలాల్లో పల్నాడు జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు మంగళ వారం పర్యటించారు. గురజాలలో ప్రభుత్వ వైద్యశాలను, రెంటచింతల మండలంలో అంగన్వాడీ కేంద్రాలు, మండల పరిషత్ పాఠశా లను తనిఖీ చేశారు. గురజాల ఆస్పత్రిలో రికా ర్డులను పరిశీలించి రోగులతో మాట్లాడారు. వార్డులను పరిశీలించి అందుబాటులో ఉన్న అన్ని వైద్యసేవలను అందించాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. రోగుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహిరిస్తే చర్యలు తీసుకుం టామని హెచ్చరించారు. సమస్యలేమైనా ఉంటే తమ దృష్టికి తెస్తే వెంటనే పరిష్కరిస్తామని చెప్పారు. రెంటచింతల మండలం గోలి గ్రామంలో అంగన్వాడీ కేంద్రాన్ని, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించి మధ్యాహ్న భోజనంలో అందించే గుడ్డు సైజు ఎందుకు తగ్గిందని, వాటిపై ముద్రలు ఎందుకు లేవని కాంట్రాక్టర్లను ప్రశ్నించారు. చిన్నారుల బరువును పరిశీలించారు. పౌష్టికాహార నిల్వలను ఎప్పటికప్పుడు పరిశీలించాలని తహశీ ల్దార్ కరుణకుమార్‌ను ఆదేశించారు. ఎంపిపి పాఠశాలలో విద్యార్థులు బోరు నీళ్ల తీసుకువె ళ్లడాన్ని ఆయన ప్రశ్నించారు. ఆర్వో ప్లాంట్ ఏమైందని అడిగి సత్వరమే మరమ్మతులు చేయించాలని తహశీల్దార్‌ను ఆదేశించారు. కలెక్టర్ వెంట ఆర్‌డిఒ రమాకాంత్‌రెడ్డి, ఐసిడిఎస్ పీడీ ఉమాదేవి, రెంటచింతల ఎంఇఒ శివనాగేశ్వరరావు ఉన్నారు.

సామర్థ్యానికి అనుగుణంగా పని చేయని ట్రీట్మెంట్ ప్లాంట్

బయోగ్యాస్ యూనిట్‌నూ వినియోగంలోకి తేవాలి : కమిషనర్

ప్రజాశక్తి - గుంటూరు

నగరంలో ప్రస్తుతం ఉన్న అండర్ గ్రౌండ్ డ్రెయినేజి వ్యవస్థను పటిష్టంగా, ప్రణాళికాబద్ధంగా నిర్వహించాలని, సుద్దపల్లి డొంక రోడ్‌లోని సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ పని తీరు మెరుగయ్యేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అధికారులను నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశించారు. బస్టాండ్ ఎదురు నుండి ఉన్న యుజిడి లైన్‌ను, సుద్దపల్లి డొంక రోడ్‌లోని సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్, అవుట్ ఫాల్ డ్రెయిన్‌తోపాటు పారిశు ధ్య పనులను కమిషనర్ మంగళవారం పరిశీలించారు. ప్రస్తుతం తూర్పు నియోజకవర్గంలో కొన్ని ప్రాంతాల్లో యుజిడి లైన్లు ఉన్నాయని, వాటిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని చెప్పారు. ప్రధానంగా బస్టాండ్ ఎదురు ప్రాంతాల్లో లైన్ల పూడికతో నిండి బ్లాక్ అవుతున్నాయని, దీని వల్ల ఎగువ ప్రాంతాల్లో, మురుగు నిలిచి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు ఫిర్యాదులు వస్తున్నాయని తెలిపారు. మ్యాన్ హోల్స్ దగ్గర ఎప్పటికప్పుడు శుభ్రం చేసేలా ఏఈలు పర్యవేక్షించాలన్నారు. యుజిడి సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ సామర్థ్యానికి తగిన విధంగా పని చేయడం లేదని, ట్రీట్మెంట్ అనంతరం కూడా ప్లాస్టిక్ వ్యర్థాలు వస్తున్నా యని అన్నారు. ప్లాంట్ సిబ్బంది అంకిత భావంతో పనిచేయకుంటే చర్యలు తీసుకుంటా

మని హెచ్చరించారు. ప్లాంట్‌లోని బయోగ్యాస్ యూనిట్‌ను వినియోగంలోకి తేవడానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. అనంతరం ప్రగతి నగర్ పరిసరాల్లో పారిశుధ్య పనులు పరిశీలించి, అవుట్ ఫాల్ డ్రెయిన్‌కు రిటైనింగ్ వాల్ సక్రమంగా లేకపోవడం వలన వర్షాల సమయంలో డ్రెయిన్ పొంగుతోందని, వ్యర్థాలు డ్రెయిన్‌లోనే ఉంటున్నాయని అన్నారు. రిటైనింగ్ వాల్ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. అవుట్ ఫాల్ డ్రెయిన్ వద్ద రెండ్రోజులకోసారి వ్యర్థాలను జెసిబితో తొలగిం చాలన్నారు. చుట్టుపక్కల నివాసాల ప్రజలు వ్యర్థాలను కాల్వలో వేయకుండా అవగాహన కలిగించాలని, రోడ్ మార్జిన్లలో ఆక్రమణలు రాకుండా శానిటేషన్, ప్లానింగ్ కార్యదర్శులు పని చేయాలని ఆదేశించారు. పరిశీలనలో ఈఈ కోటేశ్వరరావు, డిఈఈ శ్రీధర్, ఎస్-ఎస్‌లు రాంబాబు, ఆయూబ్ ఖాన్, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు ఐజాక్, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

తెనాలిలో మాట్లాడుతున్న నిహారిక

గుంటూరు, తెనాలిలో కమిటీ కుర్రోళ్లు సందడి

ప్రజాశక్తి-గుంటూరు, తెనాలి రూరల్

గుంటూరులో సినీనటి, నిర్మాత కొణిదల నిహారిక సందడి చేశారు. 'కమిటీ కుర్రాళ్లు' సినీ యూనిట్‌తో కలిసి ఫినిక్స్ మాల్‌కు మంగళవారం వచ్చారు. థియేటర్, ఫుడ్‌కోర్ట్ యాజమాన్యం టీమ్ సభ్యులకు ఘనస్వాగతం పలికింది. కమిటీ కుర్రోళ్లు సినిమా నిర్మాత అయిన నిహారికా మాట్లాడుతూ సినిమా ప్రేక్షకులలో మంచి టాక్ తెచ్చుకొని డీసెంట్ కలక్షన్లు రాబడుతోందని, ఫ్యామిలీ డ్రామాగా కుటుంబ సభ్యులు అందరు కలసి చూచే విధంగా ఈ సినిమా నిర్మించామని చెప్పారు. చిత్రంలో మానవ సంబంధాలు, బంధాలు, బాంధవ్యాలు ఉండటం సినిమాకు ప్లస్ పాయింటయ్యిందని, సామాన్య ప్రేక్షకుడికి ఈ చిత్రంలో సెంటిమెంట్ కనెక్ట్ కావడంతో సినిమా హిట్‌టాక్ తెచ్చుకుందని తెలిపారు. కార్యక్రమంలో ఫుడ్ కోర్ట్ యాజమాన్యం దాసరి శ్రీకాంత్, కడంశెట్టి సతీష్, గ్రంధి వెంకటేష్, గంగినేని శ్రావణ్, సంకూరి ఫణి, శ్రీ వశిష్ఠ సోమేపల్లి, అభిమానులు పాల్గొన్నారు.

తెనాలిలోని బాలాజీరావుపేట ప్రియ థియేటర్లో 'కమిటీ కుర్రోళ్లు' చిత్రం యూనిట్ సందడి చేసింది. తెనాలి వచ్చిన చిత్ర నటి కొణిదల నిహారిక ప్రేక్షకులను అలరించారు. చిరంజీవి ఫ్యాన్స్ షేక్ దావూద్, లీలా రవికాంత్, యశ్వంత్ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. శ్రీరాధా దామోదర్ స్టూడియోస్ బ్యానర్‌పై కొణిదెల నీహారిక, పద్మజ కొణిదెల, జయలక్ష్మి అడపాక నిర్మించిన ఈ సినిమాకు యదు వంశీ దర్శకత్వం వహించారు. సందీప్ సరోజ్, యశ్వంత్, ఈశ్వర్ త్రినాథ్, సాయి కుమార్ ప్రధాన పాత్రల్లో నటించిన ఈ సినిమా టీజర్‌ను జూన్ 14న, ట్రైలర్‌ను జులై 26న విడుదల చేసిన సంగతి తెలిసిందే. ఈ సినిమా ఈ నెల 9న సినిమా విడుదలైంది.

నేడు జరగాల్సిన ఎఎన్‌యు పరీక్షల తేదీల్లో మార్పులు

ప్రజాశక్తి - ఎఎన్‌యు : పలు దళిత సంఘాలు బుధవారం భారత్‌బంద్‌కు పిలుపునిచ్చిన నేపథ్యంలో ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ పరిధిలో బుధవారం జరిగే పరీక్షల తేదీల్లో మార్పులు చేసినట్లు పరీక్షల నియంత్రణ అధికారి ఆలపాటి శివప్రసాదరావు మంగళశారం ఒక ప్రకటనలో తెలిపారు. వీసీ ప్రొఫెసర్ గంగాధరరావు ఆదేశాల మేరకు నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. బీటెక్ మొదటి, రెండవ సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షలు, బీటెక్ రెండవ ఏడాది ఫస్ట్ సెమిస్టర్ సప్లిమెంటరీ పరీక్షలు వచ్చే నెల 3వ తేదీన, బీపీయిడి రెండో సెమిస్టర్ పరీక్షలు, డిపిఈడి రెండవ సెమిస్టర్ పరీక్షలను ఈనెల 23వ తేదీన, ఎంపీయిడీ రెండవ సెమిస్టర్ పరీక్షలను 22వ తేదీన, పిజి డిప్లమా యోగా రెండో సెమిస్టర్, ఎమ్మెస్సి యోగా రెండవ ఏడాది రెండవ సెమిస్టర్ పరీక్షలను 23వ తేదీన, రెండవ సెమిస్టర్ ఎంఎస్సీ యోగా రెగ్యులర్ పరీక్షలను 24వ తేదీన నిర్వహించనున్నట్లు షెడ్యూల్‌ను ప్రకటించారు.

జాతీయ పోటీలకు జిల్లా పవర్ లిఫ్టర్లు ఎంపిక

ప్రజాశక్తి - మంగళగిరి : ఈనెల 20 నుండి 25వ తేదీ వరకు కలకత్తాలో జరిగే సీనియర్ నేషనల్ మెన్ - ఉమెన్ ఎక్యుప్డ్ పవర్ లిఫ్టింగ్ పోటీలకు గుంటూరు జిల్లా నుండి ముగ్గురు మహిళా పవర్ లిఫ్టర్లు ఎంపికైనట్లు గుంటూరు జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షులు కొమ్మాకుల విజయభాస్కరరావు, ప్రధాన కార్యదర్శి షేక్ సంధాని సంయుక్తంగా మంగళవారం తెలియజేశారు. మహిళల 57 కిలోల విభాగంలో మంగళగిరికి చెందిన షేక్ సాదియా అల్మాస్, 84 కేజీ విభాగంలో బోలినేని చంద్రిక, 84 కిలోల విభాగంలో తెనాలికి చెందిన షేక్ షబీనా ఎంపికైనారని రాష్ట్రం తరఫున జాతీయ పోటీల్లో పాల్గొనటానికి ఈరోజు బయలుదేరి వెళుతున్నారని తెలిపారు. వీరు సీనియర్ నేషనల్ పోటీల్లో పాల్గొని పథకాలు సాధించాలని ఆకాక్షించారు.

వెయిట్ లిఫ్టింగ్‌లో రాచమంటి రాకేష్ రణధీర్ యాదవ్ ప్రతిభ

ప్రజాశక్తి - మాచర్ల : స్థానిక కృష్ణవేణి జూనియర్ కాలేజి విద్యార్థి రాచమంటి రాకేష్‌రణధీర్ యాదవ్ వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో ప్రతిభ చూపారు. ఉమ్మడి గుంటూరు జిల్లా స్థాయి

సబ్ జూనియర్, జూనియర్ విభాగాల్లో 73 కిలోల విభాగ పోటీలను తక్కెళ్లపాడులో ఈ నెల 18న నిర్వహించగా రాకేష్‌రణధీర్ యాదవ్ ద్వితీయస్థానంలో నిలిచారు. కాలేజి ప్రిన్సిపాల్ వై.వెంకటరామయ్య మాట్లాడుతూ చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలన్నారు.

మాట్లాడుతున్న ప్రొఫెసర్ స్వరూపరాణి

అడిగోపుల వెంకటరత్నం సాహిత్యంపై అధ్యయనం అవసరం

ప్రజాశక్తి - ఎఎన్‌యు

అభ్యుదయ కవి అయిన అడిగోపుల వెంకటరత్నం రచనలపై అధ్యయనం అవసరమని ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ చల్లపల్లి స్వరూపరాణి అన్నారు. వర్సిటీలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్‌గా పనిచేసిన అడిగోపుల వెంకటరత్నం సంస్మరణ సభ తెలుగు, ప్రాచ్య భాషా విభాగం, పెన్షనర్స్ సంక్షేమ సంఘం సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. సభకు తెలుగు విభాగాధిపతి ప్రొఫెసర్ ఇ.మాధవి అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా హాజరైన స్వరూపారాణి మాట్లాడుతూ అడిగోపుల వెంకటరత్నం సాహిత్యాన్ని వ్యక్తిత్వాన్ని కొనియాడారు. ఆయన రచించిన 28 కవిత సంపుటాలు, ఒక కథ సంపుటిలపై ప్రశంసలు కురిపించారు. నేటి విద్యార్థి, పరిశోధకులు ఆయన రాసిన కవితా సంపుటాలను, కథ సంపుటాలను పరిశీలన చేసి వాటిపై అధ్యయనం చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో మాజీ రెక్టార్ పి.వరప్రసాద మూర్తి, మాజీ రిజిస్ట్రార్లు ఎన్.రంగయ్య, ఆర్.సాంబశివరావు, ఎకనామిక్స్ విభాగం పూర్వ అధ్యాపకులు సిఎస్ఎన్ రాజు, మాజీ జాయింట్ రిజిస్ట్రార్ వి.మాణిక్యాలరావు, యూజీ కో-ఆర్డినేటర్ ప్రొఫెసర్ ఎన్వీ కృష్ణారావు, ఫైనాన్స్ ఆఫీసర్‌గా పని చేసిన జగన్నాథరావు పాల్గొని అడిగోపుల వెంకట రత్నం గొప్పతనాన్ని కొనియాడుతూ ఆయనతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు.

సరైన ప్రణాళికతో కష్టపడితే లక్ష్యం సాధ్యం

ప్రజాశక్తి - గుంటూరు

యనమదలలోని కిట్స్ అక్షర్ కళాశాలలో బీటెక్ మొదటి సంవత్సర విద్యార్థులకు పాజిటివ్ థింకింగ్‌పై మంగళవారం సదస్సు నిర్వహించారు. ఆలోచన విధానం, జీవిత లక్ష్యలపై ప్రముఖ సైకాలజిస్ట్ ప్రత్యూష సుబ్బారావు మాట్లాడారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులు సరైన లక్ష్యాలను ఎంచుకొని వాటికీ అనుగుణంగా సరైన ప్రణాళికతో తమ లక్ష్యాలను సాధించే వరకు కష్టపడాలని చెప్పారు. తల్లితండ్రులను, చదువు చెప్పిన గురువులను గౌరవించాలన్నారు. విద్యార్థులు తమ ఆలోచన విధానాన్ని మార్చుకోవాలని, ప్రతి చిన్న విషయాలకు ఆందోళన చందకుండా అలోచించి నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.రామకోటయ్య, వివిధ విభాగ ఆధిపతులు, ఏవో పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సైకాలజిస్ట్ ప్రత్యూష సుబ్బారావు